ప్రజాశక్తి

గురువారం 2 మే 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా







నేటి నుండి ఇంటి వద్దే ఓటింగ్

- వయోవృద్ధులు, వికలాంగులకు అవకాశం
- కృష్ణాలో 31,543 మంది ఓటర్లు
- ఓట్ల స్వీకరణకు 35 బృందాలు
- మూడు అసెంబ్లీల్లో ఆలస్యమయ్యే అవకాశం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, విజయవాడ

వయో వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దనే ఓటు (హోం ఓటింగ్) ప్రక్రియ నేటి నుండి ప్రారంభం కానుంది. రెండు విడతలుగా ఈనెల 10వ తేదీ వరకు కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో ఈ ప్రక్రియ సాగుతుంది. మొదటి విడత ఈనెల 2 నుండి 8వ తేదీ వరకు, రెండో విడతలో ఈనెల 9 నుండి 10వ తేదీ వరకు హోం ఓటింగ్ నిర్వహించనున్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 85 ఏళ్ల పైబడి ఉన్న వయోవద్ధులు, 40 శాతం పైబడి వైకల్యం ఉన్న వికలాంగులకు వారి ఇంటి వద్దనే ఓటింగ్ సౌకర్యం కల్పిస్తున్నారు. ఇప్పటికే 12 డి ఫారం అందజేసి హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్న వారు ఇంటి వద్ద నుండే ఓటు హక్కు వినియోగించుకోవచ్చు. కృష్ణాజిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 85 సంవత్సరాలుపై బడిన వృద్ధులు 9,114 మంది, వికలాంగులు 22,429 మంది హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. వీరి వద్ద నుంచి ఓట్లు స్వీకరించేందుకు 35 హోం ఓటింగ్ బృందాలను జిల్లా అధికారులు ఏర్పాటు చేశారు. గన్నవరం, పెనమలూరు, అవనిగడ్డ ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో ఆరు బృందాల చొప్పున, పామర్రులో ఐదు బృందాలు, మచిలీపట్నం, పెడన, గుడివాడ ఒక్కో నియోజకవర్గంలో నాలుగు బృందాల చొప్పున ఏర్పాటు చేశారు. ఒక్కో హోం ఓటింగ్ బృందంలో ఒక ప్రిసిడింగ్ అధికారి, ఒక సహాయ పోలింగ్ అధికారి, ఒక సూక్ష్మ పరిశీలకుడు (మైక్రో అబ్జర్వర్), ఒక వీడియో గ్రాఫర్‌తోపాటు పోలీస్ ఎస్కార్ట్ ఉంటుంది.

మూడు అసెంబ్లీల్లో ఆలస్యం !

నామినేషన్ల ఉపసంహరణ అనంతరం మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని మచిలీపట్నం, పామర్రు, గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇండిపెండెంట్లకు గాజు గ్లాసు గుర్తును కేటాయించారు. జనసేన (మిగతా 2లో)



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డిల్లీరావు

పారదర్శకంగా ఇవిఎంల రెండో ర్యాండమైజేషన్

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ

ఈ నెల 13న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో అత్యంత పారదర్శకంగా ఈవీఎంల రెండో ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. బుధవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జనరల్ అబ్జర్వర్లు మంజూ రాజ్‌పాల్, నరీందర్‌సింగ్ బాలి సమక్షంలో జిల్లా కలెక్టర్ డిల్లీరావు ఆధ్వర్యంలో ఈవీఎంల రెండో ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. రిటర్నింగ్ అధికారులతో పాటు ఎలక్షన్ ఏజెంట్లు, అభ్యర్థులు, అభ్యర్థుల ప్రతినిధులు తదితరులు హాజరుగా కాగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ తొలి ర్యాండమైజేషన్ ద్వారా ఈవీఎంలను నియోజకవర్గాలకు కేటాయించగా.. బుధవారం రెండో ర్యాండమైజేషన్ ద్వారా ఈవీఎంలను ఆన్‌లైన్ ద్వారా పోలింగ్ స్టేషన్లకు అనుసంధానించినట్లు తెలిపారు. తిరువూరు నియోజకవర్గానికి 280 బ్యాలెట్ యూనిట్లు, 280 కంట్రోల్ (మిగతా 2లో)

వాడవాడలా మేడే...

ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో బుధవారం మేడే పతాకావిష్కరణలు జరిగాయి. సభలు జరిగాయి. కార్మిక సంఘాలు, సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన ఈ పతాకవిష్కరణల్లో నేతలు పాల్గొని మేడే విశిష్టతను వివరించారు. నూతన రూపాల్లో శ్రమదోపిడీ జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రమ ప్రజలదని, సంపద మాత్రం అంబానీ, ఆదానిలు దోచుకుపోతున్నారని అన్నారు. దోపిడీదారులకు పాలకులు అండగా నిలుస్తున్నారని విమర్శించారు. కార్మికులు, శ్రామికులు ఐక్య ఉద్యమాలే ఆయుధంగా చేసుకుని శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం ఉద్యమించాలన్నారు.

... వార్తలు లోపలి పేజీల్లో



మేడే వేడుకల్లో భాగంగా రిక్షా తొక్కుతూ కార్మికులను ఉత్సాహపరుస్తున్న బాబూరావు



మొవ్వలో మేడే వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ కార్మికులు



కమ్యూనిస్టుల పాలన...
ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర

- సింగ్‌నగర్, పాయకాపురం అభివృద్ధిలో కీలకపాత్ర
- ఫ్లైవోవర్, స్టేడియాల నిర్మాణం
- కొత్త కాలనీల ఆవిర్భావం
- మంచినీటి సౌకర్యం ఏర్పాటు

కథనం మధ్య పేజీలో



రూ.14.24 లక్షలు సీజ్

ప్రజాశక్తి-కంకిపాడు

కృష్ణాజిల్లా కంకిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో దావులూరు టోల్ గేట్ వద్ద ఎలక్షన్ నిమిత్తం ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న 14,24,000 రూపాయలను సీజ్ చేసినట్లు కంకిపాడు సిఐ వి. శ్రీనివాస్ తెలిపారు. చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా మచిలీపట్నంకు చెందిన పచ్చిగొల్ల నరేంద్ర బాబు సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న 14,24,000 రూపాయలను సీజ్ చేశామన్నారు. సీజ్ చేసిన నగదును పెనమలూరు రిటర్నింగ్ అధికారికి అప్పగించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సందీప్, ఎస్ఎస్‌టి ఇన్‌చార్జి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

రూ.73 లక్షల అక్రమ మద్యం ధ్వంసం

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండలం ఆత్కూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని మెట్లపల్లి గ్రామంలోని మామిడి తోటలో అక్రమంగా నిల్వ ఉంచిన 58,032 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు బుధవారం పొట్టిపాడు టోల్‌గేట్ వద్ద వాటిని ధ్వంసం చేశారు. ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. పట్టుబడ్డ మద్యాన్ని ధ్వంసం చేసే సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. జాయింట్ కలెక్టర్ ఆర్వో గీతాంజలి శర్మ, ఎస్‌పి అద్నాల్ నయీమ్ అస్మి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ అక్రమ మద్యం రవాణా చేసిన, దాచిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మెట్లపల్లిలో స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలను పూర్తిగా ధ్వంసం చేశామన్నారు. వీటి విలువ రూ.73 లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కష్ణాజిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వరరావు, గన్నవరం డిఎస్పీ జయ సూర్య, హనుమాన్ జంక్షన్ సిఐ మూర్తి, ఆత్కూరు ఎస్ఐ పైడి బాబు తదితరులు పాల్గొన్నారు.



మద్యాన్ని పరిశీలిస్తున్న జెసి, ఎస్‌పి

యోగాలో ప్రతిభావంతులకు కలెక్టర్ సత్కారం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: కళాత్మక యోగాలో జిల్లాకు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చేందుకు యువ యోగా క్రీడాకారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సూచించారు. 2024, మార్చి 19-23 వరకు పశ్చిమబెంగాల్‌లోని హుగ్లీలో యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 48వ సీనియర్ నేషనల్ యోగా స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ (2023-24)ను నిర్వహించింది. ఈ ఛాంపియన్‌షిప్‌లో అమరావతి యోగా అండ్ ఏరోబికె అసోసియేషన్ ద్వారా పాల్గొని, విశేష ప్రతిభచూపి ఆర్టిస్టిక్ పెయిర్ యోగా సీనియర్ కేటగిరీలో 6వ స్థానం కేవసం చేసుకున్న పి.షాలెమ్ రాజు, ఎల్ శ్రీకష్ణలు ఆగస్టులో సింగపూర్‌లో జరిగే ఇంటర్నేషనల్ యోగా స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు అర్హత సాధించారు. వీరిని బుధవారం కలెక్టర్ డిల్లీరావు కలెక్టరేట్‌లో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. ఇలాంటి మరెన్నో విజయాలు అందుకొని యోగా స్పోర్ట్స్‌లో ఉన్నత శిఖరాలను అందుకోవాలని.. జిల్లాకు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చేందుకు కషిచేయాలని సూచించారు. ప్రతిభావంతులను గుర్తించి యోగాలో ఆణిముత్యాలుగా తీర్చిదిద్దడంలో విశేష కషిచేస్తున్న అమరావతి యోగా అండ్ ఏరోబిక్ అసోసియేషన్‌కు మరియు డి రవి కిరణ్ పి.బి సిద్ధార్థ



కాలేజీ యోగ గురువు కు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏపీ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ, ఉమ్మడి కృష్ణాజిల్లా యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ సెక్రటరీ ఎల్.మురళీకష్ణ, ఎన్‌టీఆర్ జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ఎల్.శాంతి, ఆర్టిస్టిక్ యోగా జాతీయ అవార్డీ జి.విజయ గౌరి తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

నేటి నుంచి ఇంటి వద్దే ఓటింగ్


అభ్యర్థులు పోటీ చేస్తున్న పార్లమెంట్ నియోజకవర్గాల్లో మరెవరికీ గాజు గ్లాసు గుర్తు కేటాయించొద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం తదుపరి చర్యలకు ఉపక్రమిస్తోంది. ఈ నేపథ్యంలో ఇండిపెండెంట్లకు గాజు గ్లాసు గుర్తు కేటాయించిన ఆయా నియోజకవర్గాల్లో బ్యాలెట్ పత్రాల్లో మార్పులు చేయాల్సి ఉంటుంది. దీనిపై రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి ఆదేశాలు వచ్చిన తర్వాత ఇండిపెండెంట్ అభ్యర్థుల చిహ్నాల్లో మార్పులు చేస్తారు. ఆ తర్వాత ఆయా నియోకవర్గాల్లో హోం ఓటింగ్ నిర్వహించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఈమూడు నియోజకవర్గాల్లో హోం ఓటింగ్ ఆలస్యం అవుతుందని అధికారులు చెబుతున్నారు.

పారదర్శకంగా ఇవిఎంల రెండో ర్యాండమైజేషన్

యూనిట్లు, 304 వీవీప్యాట్లు కేటాయించినట్లు వెల్లడించారు. అదే విధంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి 303 బీయూలు, 303 సీయూలు, 328 వీవీప్యాట్లుబీ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గానికి 642 బీయూలు, 321 సీయూలు, 346 వీవీప్యాట్లుబీ విజయవాడ తూర్పు నియోజకవర్గానికి 357 బీయూలు, 357 సీయూలు, 387 వీవీప్యాట్లు కేటాయించినట్లు వివరించారు. మైలవరం నియోజకవర్గానికి 354 బీయూలు, 354 సీయూలు, 383 వీవీప్యాట్లుబీ నందిగామకు 266 బీయూలు, 266 సీయూలు, 288 వీవీప్యాట్లుబీ జగ్గయ్యపేటకు 266 బీయూలు, 266 సీయూలు, 288 వీవీప్యాట్లు కేటాయించినట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. జనరల్ అబ్జర్వర్లు మంజూ రాజ్‌పాల్, నరీందర్ సింగ్ బాలి మాట్లాడుతూ....వివిధ నియోజకవర్గాల పరిధిలో పోటీలో నిలిచిన అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై ప్రత్యేకంగా దష్టిసారించాలని తాము ప్రతిరోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు మునిసిపల్ గెస్ట్ హౌస్, బందావన్ కాలనీ, లబ్బీపేట, విజయవాడలో అందుబాటులో ఉంటామని.. రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు, ప్రజలు ఎన్నికల ఉల్లంఘనలకు సంబంధించి ఫిర్యాదులు, విజ్ఞాపనలను నేరుగా కలిసి సమర్పించవచ్చన్నారు. అదే విధంగా మీడియా ద్వారా వెల్లడించిన ఫోన్ నంబర్ల ద్వారా సంప్రదించవచ్చన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తితో శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా ఎన్నికల నిర్వహణకు అందరూ కషిచేయాల్సిన అవసరముందని పేర్కొన్నారు. సువిధ యాప్ ద్వారా అనుమతులు, సీ-విజిల్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ, ఈసీఐ డిజిటల్ వేదికలు తదితరాలపై జనరల్ అబ్జర్వర్లు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, ఆర్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా సేవలు అభినందనీయం : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : సమాచార, పౌర సంబంధాల శాఖలో ప్రచార సహాయకులు, ఆడియో విజువల్ సూపర్‌వైజర్‌గా 33 ఏళ్ల పాటు సేవలందించిన ఆగం సాయిబాబా సేవలు అభినందనీయమని కలెక్టర్ ఎస్.డిల్లీరావు పేర్కొన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా సమాచార, పౌర సంబంధాల



అధికారి కార్యాలయంలో ఆడియో విజువల్ సూపర్‌వైజర్ (ఏవీఎస్)గా పనిచేసి మంగళవారం ఉద్యోగ విరమణ చేసిన ఆగం సాయిబాబాను బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ డిల్లీరావు ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలను, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి.. వారు సరైన విధంగా సద్వినియోగం చేసుకునేలా చేసే బహత్తర కార్యక్రమంలో సమాచార, పౌర సంబంధాల శాఖ కీలకపాత్ర పోషిస్తోందన్నారు. అలాంటి శాఖలో తనదైన శైలిలో విధులు నిర్వర్తించి, శాఖకు మంచి పేరు తీసుకొచ్చేలా సాయిబాబా పనిచేశారన్నారు. ఛాయాచిత్ర ప్రదర్శనలు ఏర్పాటు చేయడం వంటి విషయాల్లో ఆయన మంచి ప్రతిభ కనబరిచారని కలెక్టర్ డిల్లీరావు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డీఐపీఆర్‌వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్‌వో ఎస్‌వీ మోహన్‌రావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, పబ్లిసిటీ సహాయకులు వీవీ ప్రసాద్, జిల్లా సమాచార శాఖ ఉద్యోగులు, సిబ్బంది హాజరయ్యారు.

సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లపై సమీక్ష

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ డిల్లీరావు.. క్యాంపు కార్యాలయం నుంచి పోలీసు ఉన్నతాధికారులు, రిటర్నింగ్ అధికారులు, డీసీపీలు, ఏసీపీలు తదితరులతో వర్చువల్ సమావేశం బుధవారం నిర్వహించారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో చేయాల్సిన ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. వెబ్ క్యాస్టింగ్, వీడియోగ్రఫీ, మైక్రో అబ్జర్వర్లు ఏర్పాటుకు అనుసరించాల్సిన ప్రణాళికను వివారించారు. జిల్లాలో మొత్తం 1,874 పోలింగ్ స్టేషన్లు, 720 పోలింగ్ స్టేషన్ లొకేషన్లు ఉండగా 878 పోలింగ్ స్టేషన్లను క్రిటికల్ పోలింగ్ స్టేషన్లుగా గుర్తించినట్లు వివరించారు. ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

సిపిఎం నుండి హుస్సేన్ తొలగింపు

ప్రజాశక్తి చందర్లపాడు : మండల కేంద్రమైన చందర్లపాడులోని సుందరయ్య భవన్లో సిపిఎం చందర్లపాడు మండల కమిటీ సమావేశం వేల్పుల ఏసోబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు చనుమోలు సైదులు మాట్లాడుతూ సిపిఎం రాజకీయ విధానానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న షేక్ హుస్సేన్‌ను పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి తొలగిస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం మే డే సందర్భంగా పార్టీ కార్యాలయంలో అరుణ పతాకాన్ని నాయకులు కనగాల సీతారావమ్మ ఆవిష్కరించారు.

వ్యాగన్ వర్క్‌షాపులో మేడే జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ సమీపంలోని గుంటుపల్లి వ్యాగన్ వర్క్‌షాపు వద్ద దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ (ఎస్ఆర్ఎంయు)- వ్యాగన్వర్క్షాప్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మేడే పతావిష్కరణ జరిగింది. అనంతరం సభ జరిగింది. మజ్దూర్ యూనియన్ వ్యాగన్ వర్క్‌షాపు కమిటీ అధ్యక్షులు ఎం.వి.ఎం.నాగేశ్వరరావు జెండావిష్కరణ చేశారు. సిఐటియు రాష్ట్ర నాయకులు వి.వి.ఎల్.నరసింహులు, మజ్దూర్ యూనియన్ కార్యదర్శి టి.సుబ్బారెడ్డి తదితరులు మాట్లాడారు.



మే 31 వరకు 'స్ఫూర్తి'లో ప్రత్యేక వేసవి శిక్షణ

ప్రజాశక్తి-విజయవాడ: పుస్తకాలతో కుస్తీపట్టి పరీక్షలు రాసి అలసిపోయిన విద్యార్థులకు ఆటవిడుపుగా ఉండేందుకు, అలాగే వారిలో అంతర్లీనంగా దాగి ఉన్న సజనాత్మక శక్తిని వెలికితీసేందుకు నగరానికి చెందిన 'స్ఫూర్తి' క్రియేటివ్ ఆర్ట్ స్కూల్ ఆధ్వర్యంలో మే 1 నుంచి 31వ తేదీ వరకు ప్రత్యేక వేసవి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆర్ట్ స్కూల్ డైరెక్టర్ జి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణా తరగతుల్లో ఫ్రీ హ్యాండ్ డ్రాయింగ్, పెన్సిల్ షేడింగ్, పెన్ డ్రాయింగ్, కార్టూన్స్, పెయింటింగ్, హ్యాండ్ రైటింగ్, కాలిగ్రఫీ, పేపర్ క్విల్లింగ్, క్లే మౌల్డింగ్, మండాల ఆర్ట్, మైక్రో ఆర్ట్, లీఫ్ ఆర్ట్, ఫోటోగ్రఫీ, ఫోటోషాప్, డిజిటల్ పెయింటింగ్‌లతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా నిర్వహించే టెక్నికల్ గ్రేడ్ లోయర్, హయ్యర్ పరీక్షలకు, టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ కోర్సులకు కూడా ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు 'స్ఫూర్తి' క్రియేటివ్ ఆర్ట్, గాయిత్రి నగర్, వాసిరెడ్డి శివరామకష్ణయ్య వీధిలోగానీ లేదా 9849355339/ 9390847433 నెంబర్‌లోగానీ సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

వాడవాడలా మేడే పతాకావిష్కరణలు



బందరులో...

ప్రజాశక్తి-గన్నవరం : ప్రపంచ కార్మికుల హక్కుల పోరాట ఫలితం మేడే అని సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు అన్నారు. బుధవారం ప్రపంచ కార్మికుల దినోత్సం మేడే సందర్భంగా గన్నవరం సీపీయం కార్యాలయంలో ఎర్ర జెండాని ఆయన ఎగురవేశారు. సుందరయ్య విగ్రహం వద్ద అనుమోలు వెంకటేశ్వరరావు జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ ఎందరో కార్మికులు పోరాటంలో కార్మికులు బలి అయ్యారని తెలిపారు. కార్మిక వ్యతిరేకి బిజెపి ప్రభుతం గద్దె దించాలని అన్నారు. సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. రఘు మాట్లాడుతూ బిజెపి ఓటమే రాజ్యాంగానికి రక్షణ అన్నారు.**ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా)** : బందరులోని సిపిఎం కార్యాలయం వద్ద, మూడు స్తంభాల సెంటర్ లోని వెంకటేశ్వర ఆటో వర్కర్స్ యూనియన్‌లలో సిపిఎం సీనియర్ నాయకులు కొడాలి శర్మ జెండా ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా కార్యాలయం, బందరు కోట యోగేశ్వర ఆటో వర్కర్స్ స్టాండ్ వద్ద అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రమాదేవి జండా ఆవిష్కరణ చేశారు.అలాగే కోనేరు సెంటర్ పెద్దముట యూనియన్ కార్యాలయం వద్ద సి ఐ టి యు,జిల్లా కోశాధికారి బి సుబ్రహ్మణ్యం, చిన్న ముఠా సిఐటియు పట్టణ కమిటీ సభ్యులు చండిక రాంబాబు, కష్ణాజిల్లా ఎల్పిజి గ్యాస్ వర్కర్స్ యూనియన్ రాజా సెంటర్ యూనియన్ సీనియర్ నాయకులు కే లక్ష్మయ్య జండా ఆవిష్కరణ చేశారు. అలాగే బస్టాండ్ వద్ద ఆర్టిసి యూనియన్ జెండాను పి కమలాకర్ రావు, రైల్వే స్టేషన్ ఆటో వర్క్స్ యూనియన్ బి సుబ్రమణ్యం, రైల్వే గుడ్ సెట్ ముఠావర్కర్ యూనియన్ జెండాని చండిక రాంబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కమిటీ సభ్యులు రావి వెంకటరావ్ , సభ్యులు ఎండి యూనస్, పి నాగయ్య వి శ్రీధర్, తమ్ము చాందిని, మచిలీపట్నం తాలూకా హమాలిస్ యూనియన్ అధ్యక్షులు గొల్ల రామకష్ణ, చిన్న ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు పున్నయ్య, గ్యాస్ వర్కర్ సీనియర్ జి దుర్గారావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ** : స్థానిక సుందరయ్య భవన్లో జరిగిన వేడుకల్లో మండల కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు నీలం మురళీకష్ణ రెడ్డి, మండల కమిటీ సభ్యులు పి రజిని, టి లక్ష్మణరావు, సిహెచ్ శివ, అంకిం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం ఇండోర్ స్టేడియం దగ్గర గల ది గుడివాడ మోటార్ క్యాబ్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ సంఘ యూనియన్ అధ్యక్షులు చేబోయిన ఎలీషా రావు, రాజేష్, కే. శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, ఎస్.కె బాబు, డి బాబు, మంజు, జగన్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కొత్త మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు ముత్యాల ఏడుకొండలు, ఉపాధ్యక్షులు ధనాల కొండ, జనరల్ సెక్రెటరీ ఆకుల వెంకట నరసింహారావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి- కంకిపాడు** : స్థానిక బస్టాండ్ వెనుక గల సిపిఎం కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వి శివశంకర్ అధ్యక్షతన వేమూరి నాగేశ్వరరావు జెండా ఆవిష్కరించారు. మండలంలోని ప్రొద్దుటూరు, గొడవర్రు, మద్దూరు,ఉప్పులూరు, జగన్నాధపురం,కుందేరు గ్రామాలలో కూడా జెండా ఆవిష్కరించారు. కే నాంచారయ్య, వెంకటేశ్వరరావు, పి దుర్గారావు, పి నాగేశ్వరరావు, వై జోజి పాల్గొన్నారు. **ప్రజాశక్తి ఉయ్యూరు** : ఉయ్యూరు పట్టణంలో పలు యూనియన్ల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలు జరిగాయి. పెద్ద ముఠా వర్కర్స్ యూనియన్- జంపాన చింతయ్య, ఆటో స్టాండ్- శివశక్తి, పెనమకూరు ఆటో స్టాండ్- రామకష్ణ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్- సిద్దినేని ప్రసాద్, బైక్ మెకానిక్ యూనియన్- భాష, జగన్నాథం, గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల యూనియన్- కష్ణ కుమారి,శ్రామిక భవనం కార్యాలయంలో - కాగిత గోపాలకష్ణ, ఉయ్యూరు రూరల్ పరిధిలో కాటూరు-అన్నే సుబ్బారావు,బోళ్లపాడు - తిరుపతయ్య, జండా ఆవిష్కరించారు. పట్టణ కార్యదర్శి రాజేష్, కే శివ నాగేంద్రం, వీరమాచనేని జ్యోతి, ఎస్ కే ఇస్మాయిల్, రంగమ్మ, లక్ష్మీ,బాలకష్ణ, అక్బర్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి చల్లపల్లి** : చల్లపల్లిలో సిఐటియు, ఆటో కార్మికుల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. సీనియర్ నాయకుడు వాకా రామచంద్రరావు, సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా , వసంతరావు, స్థానిక బస్టాండ్ సమీపంలోని కష్ణా జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులులు తోట శివకష్ణ,, ఆటో వర్కర్స్ యూనియన్ పెదకళ్ళపల్లి పాయింట్ వద్ద నలుగుర్తి కష్ణ ప్రసాద్ (యోబు), జై దుర్గ భవాని ఆటో యూనియన్ పామూరు పాయింట్ వద్దఎం. వాసుదేవరావు, చల్లపల్లి టాక్సీ ఓనర్స్ వర్కర్స్ మాజీ అధ్యక్షులు నర్ర సురేంద్ర తదితర చోట్ల వేడుకలు నిర్వహించారు. **మొవ్వ** : మొవ్వ మండలంలోని అవిరి పూడి,మొవ్వ, కూచిపూడి, నిడుమోలు, కాజ, వేములమడ, కోసూరు గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాల్లో బిల్డింగ్ వర్కర్స్ మండల అధ్యక్షుడు ఏనుగు శ్రీనివాసరావు(కొండ), మొవ్వలో కాటా ముఠా వర్కర్స్ మండల అధ్యక్షుడు శీలం కాటయ్య, ఆటో వర్కర్ స్టాండ్ వద్ద యూనియన్ అధ్యక్షులు నాగరాజు, కూచిపూడి అధ్యక్షులు పామర్తి కోటేశ్వరరావు, కోసూరులో పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొడాలి శ్రీనివాసరావు,కాజలో బిల్డింగ్ వర్కర్స్ నాయకులు సుబ్బారావు సిఐటియు పతాకాన్ని ఆవిష్క రించారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** గుడ్లవల్లేరు వైయస్సార్ బ్రిడ్జి వద్ద సిఐటియు రాష్ట్ర సభ్యుడు మద్దాల జగన్ జెండా ఎగరవేశారు. సిపిఎం నాయకులు పిడుగు దేవ సహాయం, కుమార్, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-గూడూరు** : గూడూరులో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె వి గోపాలరావు, సిఐటియు మండల కార్యదర్శి మాస్తాన్ భాషా, ఆటోవర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రంగస్వామి, తాపీ వర్కర్స్ యూనియన్ నాయకులు మధు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు పి రెజీనారాణి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు** : మండలంలో సిపిఎం నాయ కుల ఆధ్వర్యంలో గరికపర్రు, కొమ్మమూరు ,కళాస మాలపల్లి, తోట్లవల్లూరు గ్రామాలలో ఎర్రజెండాలను ఎగురవేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సేలం ప్రకాష్ రావు,గరికపర్రు శాఖ కార్యదర్శి గుడిసె వెంకట సుబ్బారావు, మెరుగు శేషు,శ్రీనివాసరావు, సాల్మన్, గరికపారు జై భీమ్ యూత్ సభ్యులు అందరూ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి:** ఎలమర్రు గ్రామంలో సిఐటియు అధ్యక్షులు వేము వెంకటేశ్వరరావు, జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు ఓ గంగాధర్, పి కష్ణ, అబ్రహం. బ్రహ్మం, డి దానియేలు పాల్గొన్నారు.



గుడివాడలో..



చల్లపల్లిలో..



పెదపారుపూడిలో...



తోట్లవల్లూరులో...




ఉయ్యూరులో...

ప్రజాశక్తి-పెడన : పెడన పట్టణంలో సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి గోరు రాజు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లో ఉన్న మేడే జెండాలను బిల్డింగ్ వర్కర్స్ ఆటో యూనియన్ ముఠా కార్మికులతో కలిసి జండాలను ఎవరు వేశారు. బ్రహ్మపురం నుండి ర్యాలీగా బయలుదేరి బంగ్లా స్కూల్,స్తూపం వద్ద హమాలీ ప్లాట్ఫామ్ రిక్షా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వేప్రాల. శివ, ఎండీ. ఇస్సాక్ జెండా ఎగరవేశారు. బస్టాండ్ దగ్గర మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బళ్ళ. గురునాథరావు జెండా ఎగరవేశాసి కార్మికులకు ఘన నివాళులు అర్పించారు. చేనేత కార్మిక సంఘం నాయకులు కట్టాయం సుందరావు, పెడన నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి తుమ్మా. చిన కొండయ్య పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : అవనిగడ్డలోని ఎస్‌బికె గ్రంథాలయం వద్ద మేడే జెండాను మేరకనపల్లి విష్ణు ఆవిష్కరించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద రిక్షా కార్మికులు ఏర్పాటుచేసిన మేడే కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అందే శ్రీరామ్ మూర్తి మేడే జెండా ఆవిష్కరించారు. అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు దిడ్ల వీర రాఘవులు, నాగాయలంక మండల పార్టీ అధ్యక్షులు భీమా శ్రీనివాసరావు, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో టిటిడి కళ్యాణ మండపం ఎదురుగా నిర్వహించిన కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు జెండా ఆవిష్కరిం చారు. యాసం శ్రీనివాసరావు అన్నపురెడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : కార్మిక వర్గం చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అలాగే జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కె.వి రామకష్ణయ్య సూచించారు మే డే సందర్భంగా బుధవారం శ్రీ రాజరాజేశ్వరి టాటా మ్యాజిక్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మిక చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శి కెవి రామకష్ణయ్య మాట్లాడుతూ రవాణా రంగ కార్మికులు వాహనాలు కొనుగోలు చేసేటప్పుడు లావాదేవీలు సక్రమంగా జరుపుకోవాలని వీటిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వాయిదాలు చెల్లింపులు తదితర అంశాలపై క్రుణంగా తెలుసుకోవాలన్నారు. ఈ సదస్సులో న్యాయవాదులు సి.హెచ్. ముసలయ్య, అజ్మితున్నిస బేగం,రవాణా శాఖాధికారి సిద్ధిక్, ట్రాఫిక్ సిఐ ఎస్ఐ,సిఐటియు జిల్లా కోశాధికారి బూర. సుబ్రహ్మణ్యం, కొడాలి శర్మ, సిహెచ్ రాజేష్ పాల్గొన్నారు.





ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఓటు హక్కు అందరి బాధ్యత : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : ప్రజాస్వామ్యం విజయవంతం కావాలంటే ఓటుహక్కే ఆయుధం, మే 13న ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, నూరు శాతం పోలింగ్ నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించేందుకు స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం 75-మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో స్థానిక జిల్లా కోర్టు సెంటర్ వద్ద నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా కోర్ట్ సెంటర్ వద్ద నుండి మున్సిపల్ ఆఫీస్ సెంటర్ వరకు కలెక్టర్ ర్యాలీలో పాల్గొని "ఓటు హక్కు మనందరి బాధ్యత", "ఓటుకు నోటు ప్రజాస్వామ్యానికి చేటు" అంటూ ఓటర్లతో కలసి నినాదాలు చేశారు.ర్యాలీ మున్సిపల్ ఆఫీస్ వద్దకు చేరుకోగానే కలెక్టర్ అధికారులతో, ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఇక్కడ ఏర్పాటుచేసిన ప్రజాస్వామ్య గోడపై కలెక్టర్, డిఆర్వో, అధికారులు సంతకాలు చేసి సిగ్నేచర్ క్యాంపెయిన్ కు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగించుకోవడం పట్ల అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, ఆర్డీవో ఎం వాణి, స్వీప్ నోడల్ అధికారి, డి సి ఓ ఫణి కుమార్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బాపిరాజు, డిప్యూటీ సీఈవో ఆనందకుమార్, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి పాల్గొన్నారు.

సిపిఎం అభిమాని మృతి


ప్రజాశక్తి-ఉంగుటూరు : ఉంగుటూరు మండలం లోని వెన్నూతల గ్రామానికి చెందిన సిపిఎం అభిమాని పెద్దిరెడ్డి సింహాచలం (80) అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. అనాది నుంచి సిపిఎంలో ఉన్నారు. ఆమె భౌతిక కాయాన్ని గ్రామ సర్పంచ్ టివి రామ్మోహన్‌రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టివి లక్ష్మణస్వామి, మండల పార్టీ నాయకులు సలీం తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు.

ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో పోలింగ్ విధులు కేటాయించిన ఉద్యోగులు, డ్రైవర్లు, వీడియో గ్రాఫర్లు, పోలీస్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 4, 5, 6 తేదీల్లో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు, ఈనెల 4వ తేదీ పి ఓ లు, ఏపీవోలు, మైక్రో అబ్జర్వర్లకు, 5వ తేదీ ఓపిఓలకు,6 వ తేదీ పోలీస్ సిబ్బంది, ఎసెన్షియల్ సర్వీసెస్, డ్రైవర్లు, వీడియో గ్రాఫర్లు తదితరులకు ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల హెడ్ క్వార్టర్స్ లో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 7వ తేదీ, 8 వ తేదీలలో నిరంతరం ఫెసిలిటీ కేంద్రాలను రిటర్నింగ్ అధికారుల వద్ద ఏర్పాటు చేస్తున్నామని ఎవరైనా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోకపోతే వినియోగించుకోవచ్చన్నారు. పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకునేవారు వారికి ఏ నియోజక వర్గంలో ఓటు ఉన్నదో అదే చోట పోస్టల్ ఓటింగ్ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం ముస్తాబాద్ గ్రామపంచాయతీ సర్పంచ్ వేము రాధాకష్ణ వైసీపీకి గుడ్ బై చెప్పారు. టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు సమక్షంలో సైకిల్ ఎక్కారు. గత కొంతకాలంగా వైసీపీ నాయకులు తన్ను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేశారని, దీంతో పార్టీ మారుతున్నట్లుగా ఆయన తెలిపారు. బడుగు వర్గాలకు టిడిపి సముచిత స్థానం కల్పిస్తుందని యార్లగడ్డ చెప్పారు.



ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
గురువారం
2 మే 2024

వైసిపి అభ్యర్థుల ప్రచారం

ప్రజాశక్తి-కోడూరు : మండల పరిధిలోని లింగారెడ్డిపాలెం గ్రామంలో గురువారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అవనిగడ్డ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు నియోజవర్గ ప్రజలందరూ తనను మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. బుధవారం తనయుడు వికాస్ బాబు, కోడూరు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. గడచిన 5 సంవత్స రాల్లో తన శక్తికి మించి పని చేసి నియోజకవర్గాన్ని అభివద్ధి చేయడానికి తన వంతు కృషి చేశానని అన్నారు. కోడూరు మండలం జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, మండల కన్వీనర్ పరిసే మాధవరావు, లింగారెడ్డిపాలెం మాజీ సర్పంచ్ గుర్రం బసవయ్య, పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



కమ్యూనిస్టుల పాలన ...
ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర



బాబురావు కార్పొరేటర్‌గా ఉన్న సమయంలో నిర్మితమైన సింగ్‌నగర్ ఫ్లైవోవర్

- సింగ్‌నగర్, పాయకాపురం అభివృద్ధిలో కీలకపాత్ర
- ఫ్లైవోవర్, స్టేడియాల నిర్మాణం
- కొత్త కాలనీల ఆవిర్భావం
- మంచినీటి సౌకర్యం ఏర్పాటు



విఎంసి స్టాండింగ్ కమిటీకి ఎన్నికైన బాబురావుకు అభినందనలు తెలుపుతున్న అప్పటి మేయర్ టి. వెంకటేశ్వరరావు, డిప్యూటీ మేయర్ వి.ఉమామహేశ్వరరావు, కె. సుబ్బరాజు, నాసర్‌వలి తదితరులు

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్నికల నేపథ్యంలో విజయవాడ నగరంలో కమ్యూనిస్టుల పాలనను ప్రజలు మరోసారి నెమరువేసుకుంటున్నారు. ఆ సమయంలో జరిగిన అభివృద్ధిని గుర్తుచేసుకుంటున్నారు. ప్రభుత్వ స్థలాల్లో పేదలకు పునరావాసం కల్పించడం, సింగ్‌నగర్ ఫ్లైవోవర్ నిర్మాణం, కొండలపై నివాసముండే ప్రజల తాగునీటి అవసరాలకు బూస్టర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేయడం, కాంప్లెక్స్‌లు, స్టేడియాల నిర్మాణం వంటి ఎన్నో అభివృద్ధి పనులు ఇప్పటికీ ప్రజల కళ్ల ముందే కనిపిస్తున్నాయి. ముఖ్యంగా సింగనగర్, పాయకాపురం ప్రాంతాల్లో జరిగిన అభివృద్ధి అంతాఇంకా కాదు. ఈ ప్రాంతంలో మూడుసార్లు కార్పొరేటర్‌గా ఎన్నికై, రెండుసార్లు విజయవాడ నగర పాలక సంస్థలో స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా వ్యవహరించిన సిహెచ్.బాబూరావు ఈ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించి ప్రజల మనసుల్లో చెరగని ముద్రవేసుకున్నారు.

పునరావాస ప్రాంతాల ఏర్పాటు

కమ్యూనిస్టు యోధులు పుచ్చలపల్లి సుందరయ్య, చలసాని వెంకటరత్నం, అయితా రాములు లాంటి నేతల పోరాటాల ఫలితంగా ఆంధ్రరాష్ట్ర చరిత్రలో మొట్టమొదటి సారిగా విజయవాడలో ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉండే పేదలకు పునరావాసం కల్పించబడింది. ఆ క్రమంలోనే నాడు నగరంలో భాస్కరరావు పేట, గాంధీనగర్ నుండి నేటి సింగ్‌నగర్, కృష్ణలంక, రాణిగారితోట వరకు పునరావాసం కల్పించబడిన ప్రజలతో ఏర్పడిన ప్రాంతాలుగా ఉన్నాయి. తొలినాళ్లలో వర్షం వస్తే మెడలోతు నీళ్ల నిలిచే సింగనగర్లో మొట్టమొదటిగా తారురోడ్లు, వీధిలైట్లు వేయించింది కమ్యూనిస్టులే.
ఫ్లైవోవర్ నిర్మాణం

సింగ్ నగర్, పాయకాపురం ప్రాంతాల అభివృద్ధి

సింగ్‌నగర్ ప్రాంతంలో మూడుసార్లు సిహెచ్.బాబూరావు సిపిఎం తరపున కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. 1996-97, 1998-99 ప్రాంతంలో విజయవాడ నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా ఉన్నారు. ఆనాడు నగర పాలక సంస్థ బడ్జెట్ రూపకల్పనలో కీలకపాత్ర వహించి ప్రజలపై ఎటువంటి భారాలు పడకుండా ప్రణాళిక రూపొందించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజి (యుజిడి) వ్యవస్థను ఏర్పాటు చేయించారు. అప్పట్లో విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఉన్న సింగ్నగర్ ప్రాంతాన్ని అప్పటి సిపిఐ ఎంఎల్‌ఎ కె.సుబ్బరాజు సహకారంతో సింగనగర్లో సొంత స్థలం ఉన్న వారికి గజం రూ.1.50 లకు, స్థలం కొనుగోలు చేసుకున్న వారికి రూ.3 లకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించి పట్టాలిప్పించారు. అలాగే పాయకాపురంలో సొంత స్థలం వారికి గజం రూ.15 చొప్పున, కొనుగోలు చేసుకున్న వారికి గజం రూ.30 చొప్పున స్థలాలను రిజిస్ట్రేషన్ చేయించి పట్టాలు మంజూరు చేయించారు. బుడమేరుపై రెండో వంతెన నిర్మాణం, సింగనగర్ ఫ్లైవోవర్ నిర్మాణం జరిగింది బాబూరావు కార్పొరేటర్ ఉన్న సమయంలోనే. అంతకు ముందు నగరానికి దూరంగా విసిరేసినట్లు ఉండే సింగన్నగర్, పాయకాపురం ప్రాంతాలు ఫ్లైవోవర్ నిర్మాణంతో నగరంలో అంతర్భాగమయ్యాయి.

కృష్ణా నది నీటిని తీసుకొచ్చిన వైనం

సింగ్‌నగర్ అభివృద్ధికి చేసిన కృషిలో మరో అంశం కూడా ఇమిడి ఉంది. ఈ ప్రాంతానికి కృష్ణా నది నీటిని తీసుకొచ్చిన ఘనత కూడా కమ్యునిస్టులకే దక్కింది. దీనిలో సిహెచ్.బాబూరావు కీలకంగా వ్యవహరించారని ఆ ప్రాంతవాసులు ఇప్పటికీ చెప్పుకుంటారు. కృష్ణానదీ జలాలు రాకముందు ఇక్కడి ప్రజలు బోరు నీరు లేదా రామకృష్ణాపురం బావి నీటిపైనే ఆధారపడేవారు.

ఎంబి స్టేడియం నిర్మాణం

నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా వ్యవహరించిన సిహెచ్. బాబూరావు హయాంలోనే సింగనగర్‌లో మాకినేని బసవపున్నయ్య స్టేడియం (ఎంబి స్టేడియం) నిర్మాణం జరిగింది. ప్రస్తుతం సింగ్‌నగర్లో వేలాది మంది క్రీడాకారులకు, వాకర్లకు నిత్యం ఈ స్టేడియం ఉపయోగపడుతోంది. దీని నిర్మాణ సమయంలో సింగ్‌నగర్ స్టేడియం ఎందుకంటూ కొందరు హేళనగా మాట్లాడిన సందర్భాలున్నాయి. అయితే బాబూరావు ముందు చూపుతో ఇక్కడి స్టేడియం నిర్మాణానికి కృషి చేశారని, ఆయన ముందు చూపు ఫలితంగానే నేడు స్టేడియం వేలాది మందికి ఉపయోగకరంగా మారిందని ఈ ప్రాంత వాసులు గుర్తుచేసుకుంటున్నారు. క్రీడాకారులకే కాకుండా అనేక సభల నిర్వహణకూ, ఎగ్జిబిషన్ వంటి ఆహ్లాదకర కార్యక్రమాలకూ ఉపయోగపడుతోంది. సింగ్‌నగర్లో విద్యుత్ సబ్‌స్టేషన్, షాదీఖానా నిర్మాణం, గుజ్జుల సరళాదేవి కళ్యాణ మండపం, మోటూరు హనుమంతరావు కళ్యాణమండపం వంటి నిర్మాణాలు కమ్యూనిస్టుల హయాంలోనే జరిగాయి.

వాంబేకాలనీ, న్యూ ఆర్ఆర్ పేట కాలనీలు ఏర్పాటు

నేటి పాలకులు ఖాళీ స్థలం కనిపిస్తే చాలు కబ్జా చేసేద్దాం అన్నట్లు వ్యవహరిస్తున్నారు. కాల్వగట్లపై ఇళ్లను పాలకులు తొలగించేందుకు పూనుకుంటే సిపిఎం నేతలు ప్రజలతో కలిసి ఉద్యమించి అడ్డుకున్నారు. సిపిఎం చేసిన పోరాటాల ఫలితంగానే నేటి వాంబేకాలనీ, న్యూ ఆర్ఆర్ పేట కాలనీలు ఏర్పాటయ్యాయి. అధికారంలో ఉంటే దానిని ఉపయోగించుకుని, అధికారంలేకపోతే ప్రజా ఉద్యమాల ద్వారా ఈ ప్రాంతాల అభివృద్ధికి ఎనలేని సేవ చేసింది కమ్యూనిస్టులేనని ఆయా ప్రాంతాల వాసులే చెబుతున్న పరిస్థితి నేడు అక్కడ నెలకొంది.

పాఠశాలలు అప్ గ్రేడ్, కొత్తవి నిర్మాణం

సింగనగర్ ప్రాంతంలో ప్రస్తుతం లక్షా యాభై వేల మందికిపైగా జనాభా నివాసం ఉంటోంది. వారి అవసరాలను ముందుచూపుతో గుర్తించి ఆనాడే బాబూరావు, ఇతర కమ్యూనిస్టు కార్పొరేటర్లు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వివిధ పాఠశాలలను అప్‌గ్రేడ్ చేయించారు. కొత్తగా మున్సిపల్ పాఠశాలలను నిర్మించారు. బాబూరావు కార్పొరేటర్‌గా ఉన్న సమయంలోనే ఆంధ్రప్రభ కాలనీ, నందమూరి నగర్, కనకదుర్గా నగర్ వంటివి కొత్తగా ఏర్పడ్డాయి. అభివృద్ధి చెందుతున్న కాలనీలకు ముందుగానే మౌలిక వసతులు కల్పించింది కమ్యూనిస్టులంటే అతిశయోక్తి కాదు. నాటి ఐఎఎస్ అధికారి అజిత్‌సింగ్ ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేసిన అజిత్‌సింగ్ నగర్లో ఖాళీ స్థలాలను ప్రజా ప్రయోజనాల కోసం ఆట స్థలం, పాఠశాలలు, పార్కులు, కళ్యాణ మండపాలు వంటివి కమ్యూనిస్టులు ఏర్పాటు చేశారు.

పదవులు లేకపోయినా ప్రజలతోనే..

పదవులు ఉన్న సమయంలో ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించిన బాబూరావు, ఇతర కమ్యూనిస్టు నేతలు.. పదవులు లేకపోయినా తమవెంటనే ఉన్నారని ప్రజలు చెబుతున్నారు. తమ సమస్యలపై నిత్యం పోరాడుతూనే ఉన్నారని గుర్తుచేసుకుంటున్నారు. కండ్రికలో స్థలం, బర్మా కాలనీ పార్కు స్థలాన్ని కబ్జా చేసేందుకు అధికారపక్ష నేతలు ప్రయత్నించి భంగపడ్డారు. బుడమేరు స్థలాలను ప్లాట్లుగా వేసి అమ్మేయడం, స్వాతంత్ర్య సమరయోధుని భూమిని కూడా కబ్జాచేయడం, పేదలు చిన్నపాటి ఇల్లు కట్టుకుందామంటే రాబందుల్లా వాలి జనాన్ని పీడించుకుతింటున్న అధికారపక్ష ప్రజాప్రతినిధుల తీరుకు వ్యతిరేకంగా పోరాడింది సిపిఎం నేతలే. పేదలకు ఇళ్లిస్తామని చెప్పి ప్రభుత్వం నిర్మించిన వేలాది ఇళ్లను అమ్ముకున్న చరిత్ర అధికార పార్టీల నేతలకు ఉంది. ఒక్కో ఇంటిని లక్షల రూపాయలకు విక్రయించుకున్న ఘటనలపై పోరాడింది సిపిఎం మాత్రమే. సింగనగర్లో దీర్ఘకాలిక సమస్యగా చెత్త డంపింగ్ యార్డ్ తరలింపునకు సుదీర్ఘకాలం పోరాడింది కూడా కమ్యూనిస్టులేనని ఆ ప్రాంత ప్రజలు చెబుతున్నారు. నగర వాసులపై చెత్తపన్ను, ఆస్తి పన్ను, నీటి పన్ను, డ్రైనేజీ పన్ను వంటి పన్నుల పెంపుదలకు, నీటి మీటర్ల ఏర్పాటుకు వ్యతిరేకంగా ఇప్పటికీ పోరాడుతూనే ఉన్నారని వివరిస్తున్నారు.

మూడుసార్లు కార్పొరేటర్‌గా బాబూరావు సేవలు

1995లో జరిగిన విజయవాడ నగర పాలక సంస్థ ఎన్నికల్లో మొట్టమొదటిసారిగా 23వ డివిజన్ నుండి సిపిఎం అభ్యర్థిగా సిహెచ్.బాబూరావు పోటీచేసి అత్యధిక మెజారిటీతో కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. ఆనాటి 23, 24 డివిజన్లు, ప్రస్తుత 55వ డివిజన్‌కు వరుసగా మూడుసార్లు కార్పొరేటర్‌గా పోటీ చేసి విజయం సాధించారు. రెండేళ్లపాటు నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా వ్యవహరించారు. మొత్తంగా 15 ఏళ్లు కార్పొరేటర్‌గా, 13 ఏళ్లపాటు కార్పొరేషన్‌లో సిపిఎం ఫ్లోర్‌లీడర్‌గా వ్యవహరించారు.

బిజెపికి తొత్తుగా వ్యవహరించే పార్టీలను ఓడించాలి

- ఎన్నికల ప్రచారంలో సిహెచ్ బాబూరావు పిలుపు

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడసెంట్రల్ నియోజక వర్గంలో ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం అభ్యర్థి చిగురుపాటి బాబూరావు బుధవారం సాయంత్రం సింగ్‌నగర్ 61వ డివిజన్ భాస్కరరావు కొట్టు సెంటర్, ప్రశాంతినగర్, ఎస్‌టికాలనీ, వాంబేకాలనీలో సుడిగాలిపర్యటన నిర్వహించి, ఎన్నికల ప్రచారం ముమ్మరంగా చేశారు. కాంగ్రెస్, సిపిఐ, ఆమ్ఆద్మీ,ఆర్‌జెడి మద్దతులో బాబూరావు, ఆయా పార్టీల నేతలు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేస్తూ విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించారు. తమ అమూల్యమైన ఓటును సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుపై వేసి తమను గెలిపించి నట్లయితే, ఈ ప్రాంత వాణిని అసెంబ్లీలో వినిపిస్తానని బాబూరావు ఈ సందర్భంగా చెప్పారు. ప్రభుత్వాలు మారినా, ప్రజాసమస్యలు అలాగే ఎదురు చూస్తున్నాయని అన్నారు. ఈ నెల 13న జరిగే పోలింగ్‌లో ప్రజలు విరివిగా పాల్గొని సిపిఎంకు ఓటు వేయాలని కోరారు. వాంబేకాలనీ, ప్రశాంతి నగర్ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం జరుగుతుందన్నారు. కేంద్రంలోని బిజెపికి టిడిపి, జనసేన తొత్తులుగా వ్యవహరిస్తున్నాయని, అలాగే అధికార వైసిపి కూడా మోడీకి భజన చేస్తూ రాష్ట్ర సమస్యలను విస్మరించారని దుయ్యబట్టారు. విజయవాడ నగరం అన్ని రకాలుగా వెనుకబడి ఉండటానికి ఈ పార్టీలు అనుసరించిన విధానాలేనని దుయ్యబట్టారు. ప్రజల కోసం నిరంతరం పని చేస్తున్న సిపిఎం అభ్యర్థికి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, కాంగ్రెస్, సిపిఐ నాయకులు భూపతి రమణారావు, చింతల శ్రీను, పీరు సాహేబ్, ఝాన్సీరాణి, చింతల అరుణ, విజయలక్ష్మీ, గురవమ్మ తదితరులు పాల్గొన్నారు.

నందివాడలో నందమూరి రామకృష్ణ ప్రచారం

ప్రజాశక్తి - గుడివాడ : జగన్ మోహన్ రెడ్డి పాలనలో గంజాయి విక్రయాలు, మైనింగ్ మాఫియా,ల్యాండ్ మాఫియాలతో నడుస్తుందని ఎన్టీఆర్ కుమారుడు నందమూరి రామకృష్ణ అన్నారు. బుధవారం మాజీ ఎంపీ వల్లభనేని బాలశౌరి, వెనిగండ్ల రాముతో కలిసి నందివాడ మండలంలోని జొన్నపాడు, పుట్టగుంట, పెదలింగాల గ్రామాల్లో రామకృష్ణ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, మండల టిడిపి అధ్యక్షుడు పాల్గొన్నారు.

ఎన్నికలకు కట్టుదిట్టంగా బందోబస్తు : ఎస్పీ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ప్రశాంతంగా, స్వేచ్ఛగా, న్యాయసమ్మతంగా ఎన్నికలు నిర్వహించేందుకు పోలీసు శాఖ అన్ని బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేశామని జిల్లా పోలీసు అధికారి అద్నాన్ నయీమ్ అస్మి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వారి చాంబర్లో కేంద్ర ఎన్నికల పరిశీలకులు శాంతిభద్రతలపై అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారి జిల్లాలో ఎన్నికల నిర్వహణ సంసిద్ధతపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా వారి పర్యవేక్షణలో శాంతి భద్రతలను కాపాడేందుకు అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశామన్నారు. జిల్లాలో 977 పోలింగ్ ప్రదేశాలను ఉన్నాయని, వాటిలో 145 క్లిష్టమైనవి కాగా మిగిలిన 832 సాధారణమైనవని వివరించారు. జిల్లాలో దుర్భరమైన పరిస్థితి (వల్నరిబిలిటీ) లేదన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిన తరువాత ఫ్లయింగ్ స్క్వాడ్ టీం ల ద్వారా రు.1,36,89,978 లు, స్టాటిక్ సర్వ లైన్స్ టీముల ద్వారా రు.1,19,49,325లు, ఇతర పోలీసు యంత్రాంగం ద్వారా రు .1,33,65,067 రూపాయల విలువచేసే నగదు, మద్యం, ఇతర వస్తు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామన్నారు.

సెంట్రల్‌లో ప్రచార హోరు

- ఓటర్లను ఆకట్టుకునే పనిలో వైసిపి, టిడిపి, సిపిఎం
- వినూత్న రీతిలో ఇండియా వేదిక ప్రచారం



సిపిఎం, కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారం



వైసిపి అభ్యర్థుల ప్రచారం

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసి ప్రధాన అభ్యర్థులెవరో స్పష్టం కావడంతో ఆయా పార్టీలు వినూత్న రీతిలో ఎన్నికల ప్రచారాన్ని ఓటర్ల వద్దకు తీసుకెళ్తున్నాయి. ఈ మూడు పార్టీలతోపాటు పలువురు స్వతంత్ర అభ్యర్థులు సైతం ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. సెంట్రల్ నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నెలకొనడంతో నువ్వా నేనా అన్నట్లుగా వైసిపి, టిడిపి, సిపిఎం ప్రచారాన్ని నిర్వహిస్తున్నాయి. రోజురోజుకూ ప్రచారం వేడెక్కుతోంది. వివిధ రూపాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నాయి. డప్పు కళాకారులు, రోడ్ షో, బైక్‌ర్యాలీలు, ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేస్తూ తమ తమ అభ్యర్థులకు ఓట్లు వేయాలని ఆ పార్టీల ముఖ్య నేతలు ప్రచారాన్ని తీసుకెళు న్నారు. గ్రూపు మీటింగ్‌లు, విఐపిలతో సమావేశాలు, వాకర్లతో మీటింగ్, ఆయా సామాజిక తరగతుల వారీగా ప్రత్యేక సమావేశాలు, ఫ్లెక్సీలు తదితర రూపాల్లో ఓటర్ల వద్దకు పెద్దఎత్తున ప్రచారాన్ని తీసుకెళ్తున్నారు. వైసిపి, టిడిపి అభ్యర్థుల ప్రచారానికి భిన్నంగా ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం సెంట్రల్ అభ్యర్థి చిగురుపాటి బాబూరావు ప్రచారం చేస్తున్నారు. ఓటర్లలోకి తమ విధానాలను తీసుకెళుతున్నారు. నియోజకవర్గంలో ఒకటికి రెండుసార్లు డివిజన్ల వారీగా, ప్రాంతాల వారీగా, వీధివీధికీ, ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. రోడ్ షోలో భాగంగా సిపిఎం, కాంగ్రెస్, సిపిఐ, ఇండియా వేదిక నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున బైక్‌ర్యాలీ నిర్వహించారు. ప్రధాన సెంటర్లను కలుపుతూ నియోజకవర్గం మొత్తాన్ని చుట్టి వచ్చారు. సింగ్‌నగర్‌లోని కాండ్రిక బస్‌స్టేషన్ సెంటర్ నుంచి ప్రారంభమైన ఈ రోడ్‌షో బైక్ ర్యాలీ.... పైపులరోడ్డు, డాబాకొట్లు సెంటర్, ఫ్లైఓవర్, సత్యనారాయణపురం, అల్లూరి సీతారామరాజు వంతెన, దుర్గాపురం, గాంధీనగర్, అరండల్‌పేట, సూర్యారావుపేట, హనుమాన్‌పేట, కారల్ మార్క్స్ రోడ్డు, ఎంజి రోడ్డు తదితర ప్రధాన సెంటర్లను కలుపుతూ ఇండియా వేదిక ముమ్మర ప్రచారం నిర్వహించింది. కాంగ్రెస్ విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి వల్లూరు భార్గవ్, సిపిఎం సెంట్రల్ అభ్యర్థి సిహెచ్.బాబూరావు, సిపిఐ, ఆమ్ఆద్మీ నేతలు ప్రత్యేక వాహనంపై ఉండి ప్రజలకు అభివాదం చేస్తూ ప్రచారం సాగించారు. ఈ ప్రచారంలో గత పదేళ్లలో కేంద్రంలోని బిజెపి, అలాగే దానితో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తున్న టిడిపి, జనసేన, బిజెపికి పరోక్షంగా మద్దతు తెలుపుతున్న అధికార వైసిపి ఈ రాష్ట్రానికి, ముఖ్యంగా విజయవాడ నగరానికి ఏఏ రూపాల్లో నష్టం కలిగించాయో వివరిస్తున్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన అంశంలో అధికార వైసిపి పాత్ర ఎంత ఉందో... కేంద్రంలోని బిజెపి పాత్ర కూడా అంతే ఉందని, దీనిలో టిడిపి పాత్ర కూడా దాగి ఉందని నేతలు తమ ప్రసంగాల్లో వివరిస్తున్నారు. ప్రధానంగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాజధాని నిర్మాణానికి నిధులు, పోలవరం ప్రాజెక్టు, విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ, ఉత్తరాంధ్ర, రాయలసీమ అభివృద్ధికి నిధులు కేటాయింపు, ప్రత్యేక విశ్వవిద్యాలయాల ఏర్పాటు తదితర విషయాలను ఓటర్లలోకి తీసుకెళుతున్నారు. ప్రత్యేకించి బిజెపితోపాటు అధికార వైసిపి, టిడిపిల పాలనలో నిధులు, అధికారాల విషయంలో విజయవాడ నగరం ఏ విధంగా వివక్షకు గురైందీ, అభివృద్ధిలో వెనుక బాటుతనం తదితర అంశాలను తమ ఉపన్యా సాల్లో ప్రస్తావిస్తున్నారు. చెత్త పన్ను, ఆస్తి పన్ను, డ్రైనేజీ పన్ను, జిఎస్‌టి భారం, విద్యుత్ విభారాలతోపాటు గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు ఏ విధంగా ఆకాశాన్నంటుతున్నాయో కరపత్రాల రూపంలో ఓటర్ల వద్దకు సిపిఎం శ్రేణులు తీసుకెళుతున్నాయి. కార్పొరేషన్లో రెండుసార్లు కమ్యూనిస్టులు అధికారంలో ఉన్నప్పుడు నగరంలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల దృష్టికి తెస్తున్నాయి. నగరాభివృద్ధికి వామపక్షాలు నిర్వహించిన పోరాటాలు, ఉద్యమాలను కమ్యూనిస్టు శ్రేణులు వివరిస్తున్నాయి.



ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాలి

- మే డే సందర్భంగా జెండాలను ఆవిష్కరించిన సిఐటియు రాష్ట్ర నాయకులు సిహెచ్ బాబూరావు

ప్రజాశక్తి-విజయవాడ : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ఉత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. వాడవాడలా మే డే జెండాలను కార్మికవర్గం ఆవిష్కరించింది. సిఐటియు, సిపిఎం, దాని అనుబంధ రంగాలకు చెందిన యూనియన్లు, కార్మికులు సెంట్రల్ నియోజకవర్గంలో మేడే జెండాలను ఆవిష్కరించారు. అజిత్ సింగ్ నగర్, ప్రకాష్ నగర్, శాంతినగర్, గవర్నర్ పేట, బీసెంట్ రోడ్డులలో ముఠా కార్మికులు, వీధి వ్యాపారులు, చేపలు మార్కెట్ చిరు వర్తకులు, భవన నిర్మాణ కార్మికులు నిర్వహించిన పలు కార్యక్రమాల్లో బాబురావు పాల్గొన్నారు. ఎన్‌టిఆర్ కాంప్లెక్స్ సెంటర్, ఆలీబేగ్ స్ట్రీట్ వద్ద సిఐటియు జెండాను బాబూరావు ఆవిష్కరించారు. ఆలీబేగ్ స్ట్రీట్‌లో ముఠా కార్మికుల మూడు చక్రాల రిక్షా తోలుతూ కార్మికులను బాబూరావు ఉత్సాహపరిచారు. సుత్తి, కొడవలి, చేపట్టి కార్మిక కర్షక ఐక్యతను చాటి చెప్పారు. కార్మిక సంఘాలు, సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన పతాక విష్కరణలలో పాల్గొన్న సిహెచ్ బాబురావు ఆయా ప్రాంతాల్లో కార్మికులనుద్దేశించి మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజల ఐక్యతతో దోపిడీని ఎదుర్కొని, పాలకుల విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్మికవర్గం సమైక్యతతో ముందుకు సాగాలని కోరారు. శ్రామికుల శ్రమ లేనిదే సంపద లేదని, అలాగే సమాజం లేదని పేర్కొన్నారు. శ్రమను గౌరవించాలి, శ్రమను గుర్తించాలి, శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వాలని డిమాండ్ చేశారు. శ్రమ ప్రజలదని, సంపద కార్పోరేట్లది, అంబానీ, ఆదానీలదని పేర్కొన్నారు. శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.శ్రీనివాస్ నాయకులు వై.సుబ్బారావు, సోమేశ్వరరావు, నిజాముద్దీన్, కార్మిక నేతలు లక్ష్మణ, మాదాల బ్రహ్మయ్య, నరసింహులు, మురళి, భూలోకం, నారాయణ పాల్గొన్నారు.



మే డే వేడుకల్లో పాల్గొన్న బాబురావు, ఇతర కార్మికులు

ఓటు అనే ఆయుధంతో బిజెపి చీడను వదిలించుకుందాం

- సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు
- సిపిఎం, కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం

ప్రజాశక్తి-గన్నవరం : దేశానికి చీడలా బిజెపి మారిందని, రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేనలో ఆ చీడను తగిలించుకొని, తిరిగి ప్రజలకు అంటించాలని చూస్తున్నాయని, ఓటు అనే మందుతో ఆ నాలుగు పార్టీలకు పట్టిన చీడను వదిలించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు పిలుపునిచ్చారు. ప్రజలంతా ఆలోచించి ఓటు వేయకపోతే దేశం, రాష్ట్రం సర్వనాశనం అవుతాయని పేర్కొన్నారు. ఇండియా వేదిక సిపిఐ,కాంగ్రెస్ బలపరిచిన సిపిఎం గన్నవరం నియోజకవర్గ అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరరావు, మచిలీపట్నం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గొల్లు కృష్ణ బుధవారం గన్నవరం పట్టణంలో ఉదతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వామపక్ష, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ పదేళ్ల ప్రధానిగా ఉన్న మోదీ ఆంధ్రాకు ఇచ్చిందేమీ లేదన్నారు. పునర్విభజన చట్టంలోని ఏ అంశాలను అమలు చేయలేదన్నారు. ప్రత్యేక హెూదా ఇవ్వనందుకు, విశాఖకు ప్రైవేటీకరణ చేయడానికి సిద్ధమైనందుకు, పోలవరం కట్టకుండా వదిలేసినందుకు బీజేపీకి ఓటు వేయాలా అని ప్రశ్నించారు. మచిలీపట్నం పార్లమెంటుకు హస్తం గుర్తుపైన, గన్నవరం నియోజకవర్గానికి సుత్తి కొడవలి నక్షత్రం పైన ఓట్లు వేయాలని కోరారు. సిపిఎం అభ్యర్థి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ అభ్యర్థి కృష్ణ మాట్లాడుతూ బిజెపి రిజర్వేషన్లు రద్దు చేయడానికి కుట్ర చేస్తోందన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు రద్దు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. రఘు, మల్లంపల్లి ఆంజనేయులు, పార్టీ నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు, ఏసుదాసు, మల్లంపల్లి జయమ్మ, మీరా ఖాన్, దాసి బాబురావు, బాబావాలి, టీవీ లక్ష్మణ స్వామి తదితరులు పాల్గొన్నారు. తొలుత పార్టీ కార్యాలయంలో మహనీయులు పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. దేశాన్ని దోచుకున్న బిజెపి, రాష్ట్రాన్ని దోచు కున్న వైసీపీకి ఈ ఎన్నికల్లో ప్రజలు సమాధి కట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. గొల్లు కృష్ణ, కళ్ళం వెంకటేశ్వరరావును గెలిపించాలని కోరుతూ బుధవారం గన్నవరంలో సాగిన ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు.



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ప్రజానాట్యమండలి కళాకారుల ప్రచారం

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని, మతోన్మాద బిజెపిని దాని పొత్తు, తొత్తులుగా ఉన్న టిడిపి, జనసేన, వైసీపీ పార్టీలను ఓడించాలని సిపిఎం ఉంగుటూరు మండల పార్టీ కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు కోరారు. బుధవారం మండలంలోని తరిగొప్పుల, వేంపాడు, మానికొండ, నందమూరు, ఇందుపల్లి, లంకపల్లి, ముక్కపాడు, ఉంగుటూరు గ్రామాలలో ప్రజానాట్యమండలి కళాకారులు వివిధ రకాల కళారూపాల ద్వారా,పాటల ద్వారా సిపిఎం అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరరావును సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు గెలిపించాలని, మచిలీపట్నం పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గొల్లు క్రిష్ణ హస్తం గుర్తు పై ఓట్లు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.

కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం

ప్రజాశక్తి-ఘంటసాల : కూటమి అభ్యర్థులు వల్లభనేని బాలశౌరి, మండలి బుద్ధప్రసాద్ లను గెలిపించాలంటూ బుధవారం ఘంటసాల మండల పరిధిలోని వి.రుద్రవరం, చిలకలపూడి గ్రామాల్లో టీడీపీ నేతలు ప్రచారం నిర్వహించారు. మండల బుద్ధప్రసాద్ కుమార్తె కృష్ణ ప్రభ ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించటంతోపాటు కూటమి మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేస్తూ అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులకు గాజు గ్లాసు గుర్తుపై ఓట్లు వేయాలని కోరారు. టీడీపీ నేతలు తుమ్మల చౌదరిబాబు, పరుచూరి సుబాష్ చంద్రబోస్, పరిశె చలపతి, అయినపూడి బాను ప్రకాష్, గుతి కొండ కళ్యాణ్, వెనిగళ్ల రామకష్ణ, వెనిగళ్ల సుబ్రహ్మణ్యం, జనసేన నాయకులు సిద్ధినేని కుమార్ రాజా పాల్గొన్నారు.

వెయ్యి ఓట్లు దాకా మాక్ పోలింగ్ నిర్వహణ : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : అందరి సమక్షంలో వెయ్యి ఓట్లు దాకా మాదిరి (మాక్) పోలింగ్ నిర్వహిస్తామని జిల్లా ఎన్నికల అధికారి కలక్టర్ డికె బాలాజీ తెలిపారు. బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నగరంలోని కలెక్టరేట్లో గల వారి చాంబర్లో ఈవీఎంల ర్యాండమైజేషన్ ఎన్నికల పరిశీలకులు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో నిర్వహించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి ర్యాండమైజేషన్ ఇదివరకే పూర్తి చేసి జిల్లా ఎన్నికల యంత్రాంగం సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గాలకు వాటిని తరలిస్తామన్నారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవ ర్గాలకు సంబంధించి కూడా ఈవీఎంల రెండవ రాండమైజేషన్ సంబంధిత నియోజక వర్గాలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి ఎన్నికల ఏజెంట్లు, ఎన్నికల పరిశీలకుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి నిర్వహించారు.

హోరాహోరీగా అభ్యర్థుల ప్రచారం



సిపిఎం కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న బాబూరావు

సిపిఎం కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - అజిత్ సింగ్ నగర్ : 61వ డివిజన్ శాంతినగర్ భాస్కర రావు షాపు దగ్గర సిపిఎం పార్టీ కార్యాలయాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు ప్రారంభించారు. బాబురావు మాట్లాడుతూ విజయవాడ అభివృద్ధి చెందాలంటే ప్రజల పక్షాన పోరాడే సిపిఎంకు అండగా ఉండాలని ఆయన ప్రజలను కోరారు. పిలిస్తే పలికే సిపిఎంను ఎన్నుకోవాలని ఆయన కోరారు. రాజీవ్ నగర్, కండ్రిక తదితర ప్రాంతాలలో ప్రజల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేశామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణ రావు, కె.దుర్గారావు, సిహెచ్.శ్రీను, నాగేశ్వరరావు, డివిజన్ మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ఎన్టిటిపిఎస్ సందర్శన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఆంధ్రప్రదేశ్ డాక్టర్ నార్ల తాతారావు తాప విద్యుత్ కేంద్రాన్ని ఎన్నికల పర్యవేక్షణ అధికారి నరేందర్ సింగ్ బాలి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఈ నెల 13న పార్లమెంట్, అసెంబ్లీకి ఎన్నికలు సందర్భంగా, డాక్టర్ నార్ల తాతారావు తాప విద్యుత్ కేంద్రం ఉద్యోగస్తులు అందరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, కుటుంబ సభ్యులు అందరు కూడా ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా చూడాలని తెలిపారు.

ప్రజల భవిష్యత్తు కోసమే మేనిఫెస్టో

జగ్గయ్యపేట: ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని చంద్రబాబు మేనిఫెస్టో విడుదల చేశారని టిడిపి జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురామ్ అన్నారు. పట్టణంలో టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ స్వగహంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ ఈనాటి 5 సంవత్సరాల జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో జరిగిన విధ్వంసాన్ని, అవినీతిని, అరాచకాల్ని, దౌర్జన్యాల్ని, వ్యవస్థల్ని నాశనం చేసినటువంటి విధానాలని, వీటిన్నింటిని పరిగణలోనికి తీసుకుని ఒక స్పష్టమైన అవగాహనతో భవిష్యత్తు ఆంధ్రప్రదేశ్ నిర్మాణం కొరకు పూర్తిగా రంగాల్ని స్పృశిస్తూ మేనిఫెస్టోను ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధులు వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

చెక్‌పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - మైలవరం : అంతరాష్ట్ర సరిహద్దుల వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా పోలీస్ పరిశీలకులు ప్రీతిందర్ సింగ్ అన్నారు. మండలంలోని మర్సుమల్లి చెక్‌పోస్ట్‌ను బుధవారం ప్రీతిందర్ సింగ్ ఆకస్మికంగా తనకి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో డబ్బు, మద్యం అక్రమ రవాణా జరగకుండా పోలీస్ సిబ్బంది గట్టి నిఘ ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి మురళీమోహన్, సిఐ కిషోర్ బాబు, ఎస్సై హరి ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

తిరువూరు : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఉభయ రాష్ట్రాల సరిహద్దులోని తిరువూరు పోలీస్ స్టేషన్ పరిధిలో తిరువూరు ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్ట్, మైలవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని మొరుసుమిల్లి చెక్‌పోస్టులను బుధవారం జిల్లా పోలీస్ పరిశీలకులు ప్రీతిందర్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈనెల 13వ తేదీన పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో డబ్బు, మద్యం అక్రమ రవాణ జరుగకుండా పోలీస్ సిబ్బంది గట్టి నిఘా ఉంచాలని అయన తెలిపారు.

బ్యాటరీ రిక్షా అందజేత

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం మునగచర్ల గ్రామంలో రిటైర్డ్ టీచర్ పెమ్మసాని వెంకటేశ్వరరావు ఒక వికలాంగునికి రూ.25వేల విలువచేసే ఆటోమెటిక్ బ్యాటరీ ట్రైసైకిల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంగులూరి నరసింహారావు, పెమ్మసాని అశోకు, తదితరులు పాల్గొన్నారు.

తంగిరాల సౌమ్య రోడ్ షో

ప్రజాశక్తి - కంచికచర్ల : నందిగామ టిడిపి అభ్యర్థి తంగిరాల సౌమ్య బుధవారం మండలంలోని ఎస్ అమరవరం, వేములపల్లి, పెండ్యాల, కీసర, గ్లామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో రోడ్ షో నిర్వహిస్తూ ఓట్లు అభ్యర్థించారు. టిడిపి అధినేత చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు అర్హత కలిగిన వారికి అందాలంటే సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో వైసిపి అరాచక పాలనను గద్దె దించాలని కోరారు.

'భారీ మెజారిటీతో ఉదయభాను గెలుస్తారు'

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన సామినేని ఉదయభానును ప్రజలు భారీ మెజారిటీతో గెలిపిస్తారని విమల భాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమల భాను అన్నారు. పట్టణంలోని సత్యనారాయణపురం, చెరుకూరి బజార్ తదితర ప్రాంతాలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమాన్ని వివరిస్తూ ప్రభుత్వ విప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను చేసిన అభివద్ధిని తెలియపరుస్తూ ఉదయభాను సతీమణి విమలభాను, వారి సోదరి జయశ్రీ, కుమార్తె పద్మ ప్రియాంక, కోడలు కావ్య బుధవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్తూ మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా కేశినేని నానిని, ఎమ్మెల్యేగా సామినేని ఉదయ భానుని మరొకసారి గెలిపించాలని ప్రజలను కోరారు.

'వైసిపి విముక్త ఆంధ్రప్రదేశ్ లక్ష్యం'

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జనసేన, బీజేపీ బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి శ్రీరాం తాతయ్య గెలుపు కోసం పట్టణములో స్థానిక 11 వ వార్డు దుర్గపురంలో జనసేన పార్టీ తరపున బుధవారం ప్రచారం చేశారు. ఎక్కడ చూసిన ఎటు వెళ్లిన ప్రతి ఒక్కరు మహిళలు, వ్యాపారస్తులు సానుకూలంగా స్పందిస్తున్నారని, తప్పకుండా కూటమి ప్రభుత్వం రావాలని, రాక్షస పాలన నుంచి రాష్ట్ర ప్రజలను కాపాడుకోవాలిసిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉంది అని ప్రతి చోట అంటున్నారని వారు తెలిపారు. నియోజకవర్గ జనసేన పార్టీ తాతయ్య గెలుపు కోసం తమ వంతు కషి చేస్తామని తెలిపారు.

54వ డివిజన్లో కేశినేని శ్వేత ప్రచారం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గం 54వ డివిజన్ కార్పొరేటర్ అర్షద్ ఆధ్వర్యంలో వైసీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్‌తో కలసి కేశినేని శ్వేత బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేశినేని శ్వేత మాట్లాడుతూ బయట ప్రాంతాల నుంచి వచ్చి తప్పుడు వాగ్దానాలు చేస్తున్నవారిని నమ్మే పరిస్థితిలో విజయవాడ ప్రజలు లేరన్నారు. ఈడి కేసులు ఉన్నవాళ్ళు, బ్యాంకులకు డబ్బులు ఎగగొట్టిన అభ్యర్థులు పశ్చిమ నియోజకవర్గంలో పోటీచేస్తున్నారని, కూటమి అభ్యర్థి గెలిస్తే విజయవాడ ఫర్ సేల్ బోర్డులు పెడతారని విమర్శించారు.

9 గ్యారెంటీల తో కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలంలో కొటికలపూడి, దాములూరు, చిలుకూరు, దొనబండ, కాచవరం కేతనకొండ, మూలపాడు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బొర్రా కిరణ్ సిపిఎం నాయకులు పి.వి.ఆంజనేయులుతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల కు మహిళా మహాలక్ష్మి పథకం క్రింద ఒక సంవత్సరానికి ఒక లక్ష రూపాయలు ఇస్తామని గ్యారెంటీ ఉందన్నారు. వైస్సార్సీపీ కి మరియు టీడీపీ కి ఎవరికి ఓటు వేసిన బీజేపీ ఖాతా లోకి ఆ ఓటు వెళ్తుంది అని అన్నారు,

తిరువూరు : కాంగ్రెస్ పార్టీ అధికారం వస్తే ప్రజా సంక్షేమ పాలన కొనసాగుతుందని ఆ పార్టీ విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి వల్లూరు భార్గవ్ తెలిపారు. బుధవారం ఆయన తిరువూరు పట్టణంలో సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తలతో కలిసి బుధవారం మెయిన్ రోడ్డులో ప్రతిషాప్‌కు వెళ్లి అసెంబ్లీకి పోటీ చేస్తున్న తాంతియా కుమారిని, ఎంపీగా పోటీ చేస్తున్న తనను గెలిపించి చట్ట సభలు పంపాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్నా, చదువుకున్న ప్రతి వ్యక్తికి ఉద్యోగాలు రావాలన్నా, వ్యాపార సంస్థలు సజావుగా నడవాలన్నా, పేద మధ్య తరగతి ప్రజలు ఏ లోటు లేకుండా జీవించాలంటే ఇండి యా కూటమి అధికారం రావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లెపాటి శ్రీనివాసరావు, బుడుపుల రాము, పర్వతనేని జగన్మో హన్ రావు, బొడ్డు ప్రకాశరావు, జీవన్ బాబు, లక్ష్మి దాసు, సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం.నాగేంద్ర ప్రసాద్, ఆకుల రవి, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.



ప్రచారంలో కేశినేని నాని, సామినేని ఉదయభాను

కేశినేని, సామినేని ప్రచారం

జగ్గయ్యపేట : మండలంలోని గౌరవరం గ్రామంలో ఎంపి కేశినేని నాని, శాసనసభ్యులు సామినేని ఉదయభానులకు గౌరవరం గ్రామస్తులు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి వివరించారు. ఎంపీకి, తనకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని సామినేని ఉదయభాను కోరారు.

టిడిపి గెలుపునకు ప్రచారం

జగ్గయ్యపేట : టిడిపి కూటమి అధికారంలోకి వస్తే సంవత్సరానికి మూడు వంటగ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తుందని, ఇదేకాక మహిళల కోసం మరెన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు రామలక్ష్మి అన్నారు. మంగళవారం 10, 11వ వార్డులో నియోజకవర్గ టిడిపి అభ్యర్థి శ్రీరాం తాతయ్యని అసెంబ్లీకి, కేసినేని శివనాథ్‌లను విజయవాడ పార్లమెంట్ అభ్యర్థిగా గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టిడిపి విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు, ఎన్ ఆర్ఐ టిడిపి విభాగం నాయకులు బుధవారం తిరువూరు వాహిని ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకులతో ఎన్నికల ప్రచార సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేశినేని మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు సందర్భంగా 100 దేశాల్లో ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు రకరకాల రూపాల్లో ఉద్యమాలు చేసి నిరసన కార్యక్రమాలు చేశారన్నారు. టిడిపి కోరుకునేది యువ త భవిష్యత్తని, గత ఐదు సంవత్సరాల నుంచి యువ త ఈవిధంగా నష్టపోయింది మనం చూస్తున్నామని చెప్పారు.

ఎంపి అయోధ్య రామిరెడ్డి ప్రచారం

ప్రజాశక్తి - నందిగామ : ఎన్టీఆర్ జిల్లాలో 7 అసెంబ్లీ స్థానాలు, 1 ఎంపీ స్థానం వైసిపి కైవసం చేసుకుంటుందని, రాష్ట్రంలో 175 సీట్లను వైసీపీ కైవసం చేసుకుంటుందని రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి అన్నారు. నందిగామ వైసిపి అభ్యర్థి, ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, ముఖ్య నాయకులతో ఎంపీ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.



తిరువూరులో కాంగ్రెస్, అభ్యర్థి ప్రచారం

అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ 2014 ఎన్నికలకు ముందు ఇచ్చిన మేనిఫెస్టో -2019 వరకు చేసిన 5 ఏళ్ళ చంద్రబాబు పాలనకు ప్రజలు 20 మార్కులు వేశారని తెలిపారు. కనీసం 35 మార్కులు కూడా తెచ్చుకోకుండా ఫెయిల్ అయిపోయారని, జగనన్న ఇచ్చిన మేనిఫెస్టోతో 2024 వరకు చేసిన ఐదేళ్ల పాలనకు ప్రజలు 99 మార్కులు వేశారని తెలిపారు.

అంబటి రాయుడు ప్రచారం

ప్రజాశక్తి - అవనిగడ్డ : అభివృద్ధి కాముకులు ప్రజల కోసం పనిచేసే నాయకులు జనసేన టిడిపి బిజెపి పార్టీలు బలపరిచిన అభ్యర్థులు బందరు పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి అవనిగడ్డ నియోజకవర్గం అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్‌లను గెలిపించాలని జనసేన స్టార్ క్యాంపెయినర్ ప్రముఖ క్రికెటర్ అంబటి తిరుపతి రాయుడు పిలుపునిచ్చారు. బుధవారం అవనిగడ్డకు విచ్చేసిన ఆయన రాజీవ్ గాంధీ సెంటర్లో ఏర్పాటు చేసిన సభలో పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో 50 శాతం యువత ఉందని ఆ యువత భవిష్యత్తు కోసం ఆలోచించాలని మంచి విజన్ ఉన్న నాయకుడు పవన్ కళ్యాణ్ అన్నారు. ఆయన ఆలోచనలు తనకి ఎంతగానో నచ్చాయి అన్నారు. విజన్ ఉన్న నాయకుడు సారధ్యంలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. బటన్ నొక్కినంత మాత్రాన కొందరికి మేలు జరగవచ్చునేమో కానీ అభివృద్ధి మాత్రం జరగదన్నారు. అభివద్ధి సంక్షేమాలను సమపాళ్లలో తీసుకువెళ్లాలని తెలిపారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పించే ఒక్క ప్రాజెక్టు కూడా లేకపోవడం విచారకరమన్నారు. తాను ఏడు నెలల కాలం పాటు రాష్ట్రంలో పర్యటించానని అందరి నాయకుల గురించి తెలుసుకున్నట్లు తెలిపారు. అయితే పవన్ కళ్యాణ్ ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం ఆయన పడుతున్న తపన తనకు నచ్చిందని జనసేన పార్టీ ముందుకు సాగుతుందని దీనికి యువత పూర్తి సహాయ సహకారాలు అందిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.



అవనిగడ్డలో మాట్లాడుతున్న అంబటి రాయుడు

'కూటమి ప్రభుత్వంతోనే రైతాంగానికి మేలు'

ప్రజాశక్తి - అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే వచ్చే శాసనసభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి జనసేన అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ ను గెలిపించాల్సిన బాధ్యత నియోజకవర్గ ప్రజలపై ఉన్నదని రాష్ట్ర టిడిపి నేత సాగునీటి వినియోగదారుల సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాల కృష్ణారావు పిలుపునిచ్చారు బుధవారం అవనిగడ్డ విచ్చేసిన ఆయన మండలి బుద్ధ ప్రసాద్‌ను కలసి శుభాకాంక్షలు తెలిపారు.

చెస్‌లో ఈషాంత్ సాయి ప్రతిభ

ప్రజాశక్తి ఉయ్యూరు : చిన్నతనం నుంచే క్రీడల్లో రాణించడం అభినందనీయమని భవిష్యత్ లో మరింత ఎత్తుకు ఎదగాలని ఛాంపియన్ ఈషాంత్ సాయి కి బహుమతి అందజేశారు. చిన్న తనం నుంచే క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని మాజీ ఎమ్మెల్సీ, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు శ్రీ యలమంచిలి బాబు రాజేంద్రప్రసాద్ అన్నారు. విజయవాడ కానూరులో గత అయిదు రోజులుగా శ్యామ్ రాక్ ఇంటర్నేషనల్ స్కూల్ లో నిర్వహించిన మొదటి ఇంటర్నేషనల్ ఓపెన్ ఫైడ్ రేటింగ్ చెస్ టోర్నమెంట్ లో ఉయ్యూరుకు చెందిన మాస్టర్ కొత్తలంక ఈషాంత్ సాయి ఉత్తమ ప్రతిభ కనబర్చాడు. ఈ సందర్భంగా బుధవారం రాజేంద్రప్రసాద్ , మాజీ సర్పంచ్ భ్రమరాంబ వారి నివాసంలో ఈషాంత్ సాయి ని అభినందించారు.

ప్రతిభచూపిన విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి - చల్లపల్లి : ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షల ఫలితాలలో ప్రతిభను కనబరిచి రాష్ట్ర 3వ ర్యాంక్ సాధించిన కె.భవజ్ఞ సాయి కృష్ణా జిల్లాలో మూడవ ర్యాంకు సాధించిన వి.సుస్సన్న వెస్లీలకు ఎన్టీఆర్ పార్క్‌లో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సన్మానం చేశారు. విద్యార్థులకు పూల మాల, శాలువతో సత్కరించి, బహుమతి, నగదు ఒక్కొక్కరికి 2500చొప్పున అందించారు. ఈ కార్యక్రమం నారాయణ రావు నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ కైతే పల్లి దాస్ అధ్యక్షత న జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చల్లపల్లి సి ఐ. సి హెచ్.నాగ ప్రసాద్ పాల్గొని చిన్నారులు అభినందనలు తెలిపారు విద్యార్థులకు ఐరన్ దుకాణం యజమాని వాసు ఒక్కొక్క విద్యార్థికి 500 రూపాయలు నగదు అందజేశారు.

పలుచోట్ల అరుణపతాకం రెపరెపలు



విజయవాడ శ్రీశ్రీ భవన్ వద్ద జెండా ఆవిష్కరిస్తున్న డి.వి.కృష్ణ

బానిసత్వ విముక్తికి చికాగో నగరంలో కార్మికులు ఎత్తిన ఎర్రజెండా ప్రపంచ నలుమూలల వ్యాపించి కార్మిక శక్తి గా మేడే స్ఫూర్తి తో కార్మిక హక్కుల కోసం ఉద్యమిద్దాం మని వక్తలు పిలుపునిచ్చారు. బుధవారం పలుచోట్ల మేడే వేడుకలు నిర్వహించారు.

ప్రజాశక్తి - అజిత్ సింగ్ నగర్ : విజయవాడ సెంట్రల్ సిటీ సింగనగర్ కృష్ణ హోటల్ సెంటర్ 61, 62 డివిజన్లలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సెంట్రల్ సిటీ సిపిఎం అభ్యర్థి చిగురుపాటి బాబురావు మాట్లాడుతూ కార్మికులకు, కర్షకులకు చిరు వ్యాపారులకు ముఠా వర్కర్స్ కు అనుబంధ సంస్థలకు మే డే శుభాకాంక్షలు తెలియజేసినారు విజయవాడ నగరంలో సామాన్య ప్రజలకు పనులు లేకనే ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ముఠా కార్మికులు ఆటో డ్రైవర్లు కార్మికులు అనేకమంది పేదవారు సరిగ్గా పనులు లేక ఇబ్బంది పడుతున్నారని విజయవాడలో పరిశ్రమలు కంపెనీలు లేకపోవడం వలన ఇలాంటి సమస్యలు వస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు అధ్యక్షులు కె.దుర్గారావు డివిజన్ ఇన్చార్జిలు సిహెచ్.శ్రీను, నాగేశ్వరరావు పాల్గొన్నారు. **విజయవాడ :** యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు జెండా ఆవిష్కరణలు విజయవాడ నగరంలో గుణదల 220 కె.వి సబ్‌స్టేషన్, సింగ్‌నగర్‌లో వాంబేకాలనీ సబ్ స్టేషన్, భవానీపురం సెక్షన్ కార్యాలయం, సర్కిల్ కార్యాలయాల ముందు జెండా ఆవిష్కరణలు చేశారు. ఈ కార్యక్రమంలో డిస్కం కార్యదర్శి ఎల్.రాజు రీజనల్ కార్యదర్శి జి.కనకలింగేశ్వరావు, యుఇసిడబ్ల్యుయు రాష్ట్ర కోశాధికారి ఎస్.విజయరావు, మనోహర్, కిరణ్, ఎస్సి, ఎస్టి అసోసియేషన్ నాయకులు రాజశేఖర్,రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. 6, 7 డివిజన్లలో పలుచోట్ల మే సందర్భంగా పతాకావిష్కరణలు జరిగాయి. మెట్రో వద్ద జెండాను పార్టీ సీనియర్ బాధ్యులు కుందేటి సత్యనారాయణ(చిన్నా), బందెలదొడ్డి సెంటర్‌లో ఇల్లా నాగరాజు పతాకాలను ఆవిష్కరించగా.. భగత్‌సింగ్ గ్రంథాలయం వద్ద కె. శేషుకుమారి, రావిచెట్టు వద్ద నిమ్మల విజయలక్ష్మి జెండాలను ఆవిష్కరించారు. గవర్నర్‌పేటలోని శ్రీశ్రీ భవన్ వద్ద సిపిఎం జెండాను ఆపార్టీ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్మికుల దీక్షా దినమైన మేడే స్ఫూర్తితో కార్మిక చట్టాలను హరించి వేస్తున్న కేంద్రంలోని బిజెపి-మోడీ విధానాలకు వ్యతిరేకంగా కార్మికవర్గం సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, నాయకులు వై సుబ్బారావు, బి లక్ష్మణరావు, టాక్స్‌పేయర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎంవి ఆంజనేయులు, ముఠా వర్కర్స్,హాకర్స్ పాల్గొన్నారు. కృష్ణలంకలో మేడే ఉత్సవాలు సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. కృష్ణలంకలోని 17, 18, 21, 22 డివిజన్లలో సిపిఎం, సిఐటియు కార్యాలయాలు, ఆయా కార్మికుల అడ్డాల వద్ద మేడే జెండాలను ఎగురవేశారు. 22వ డివిజన్ సిపిఎం కార్యాలయం మానికొండ సుబ్బారావు భవన్ వద్ద పార్టీ జెండాను తూర్పు సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు బత్తుల చిన్నారావు ఆవిష్కరించారు. ఆయా సెంటర్లలో జరిగిన మేడే ఉత్సవాల్లో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావుతో పాటు పి.కృష్ణ, బత్తుల చిన్నారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తూర్పు సిటీ కమిటీ అధ్యక్షులు విబి రాజు, తదితరులు పాల్గొన్నారు. **పెనుగంచిప్రోలు :** స్థానిక, అనిగండలపాడు కార్యాలయాల వద్ద సిఐటియు మండల కార్యదర్శి దారా నాగేశ్వరరావు, మేడే పతాకాలను ఎగురవేశారు. **రెడ్డిగూడెం :** సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో భవన నిర్మాణ కార్మికుల సంఘం సిఐటియు మండల అధ్యక్షులు కొండపల్లి పరమేశ్వరరావు జెండా ఆవిష్కరణ చేశారు. **కంచికచర్ల :** కంచికచర్లలో సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు కార్యాలయం వద్ద సిఐటియు జెండా ను బిల్డింగ్ వర్కర్స్ యునియన్ జిల్లా నాయకులు సయ్యద్ ఖాసిం, ఆవిష్కరించారు..ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం యన్టీఆర్ జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ కార్మిక సంఘం అధ్యక్షుడు బెజ్జం భూషణం, సుధాకర్, జెండా ఆవిష్కరించారు. వృద్ధులకు, కార్మికులకు మజ్జిగ పంపిణీ చేశారు. **నందిగామ :** నల్ల చట్టాలు చేస్తున్న ప్రభుత్వాలని సాగనంపి, శ్రమదోపిడినీ అరికడదామని సిపిఎం నాయకులు కటా రపు గోపాల్ పేర్కొన్నారు. మే డే సందర్భంగా నందిగామ బుధవారం పట్టణంలో వివిధ చోట్ల జెండా ఎగరవేశారు. ముందుగా నందిగామ మున్సిపల్ కార్యాల యం, గ్యాస్ కార్మికులు ఆటో కార్మికులు, డివిఆర్ కాలనీ 18 వ వార్డులో భవన నిర్మాణ కార్మికులు, రైతు పేట లోకల్ ఆటో వర్కర్స్ యూనియన్, రాఘవపురం మదర్ థెరిసా ఆటో వర్కర్స్ యూనియన్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కార్మికులు, పాత బస్టాండ్ అనాసాగరం ముఠా వర్కర్స్, రైతు పేట రిక్షా కార్మికులు తదితర ప్రాంతాల్లో మేడే ఘనంగా నిర్వహించారు. **చందర్లపాడు :** స్థానిక సిఐటియు కార్యాలయంలో మండల అధ్యక్షురాలు ఈదర కమల జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండలాధ్యక్షుడు తోట రామారావు, వెంకట్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు కనకాల సీతారామమ్మ తదితరులు పాల్గొన్నారు. **వీరులపాడు :** జుజ్జూరులో గ్రామ సచివాలయం వద్ద ఎన్టీఆర్ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ జండా ఆవిష్కరణ షేక్ సుభాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కోట కళ్యాణ్ పాల్గొని మాట్లాడారు. జుజ్జూరు బస్టాండ్ సెంటర్లో రిక్షా వర్కర్స్ ఆధ్వర్యంలో సిఐటియు జెండా ఆవిష్కరణ కార్యక్రమం 12వ వార్డు మెంబర్ రిక్షా వర్కర్ సీనియర్ నాయకుడు పత్తిపాటి ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటి యు మండల కార్యదర్శి లాల్ అహ్మద్ గౌస్ సుందర్రావు, బిల్లింగ్ వర్కర్స్ నాయకులు తమ్మిశెట్టి పుల్లారావు షేక్ సుభాని ఖాదర్ తదితరులు పాల్గొన్నారు. **మైలవరం :** మేడే వేడుకలను మైలవరంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద కార్మిక జెండాను పంచాయతీ కార్మిక సంఘం నాయకులు శివ, వీరమ్మలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్ మేడే ఆవశ్యకతను వివరించారు. **జగ్గయ్యపేట :** జగ్గయ్యపేట పట్టణంతో పాటు మండలంలోని గండ్రాయి, షేర్ మహమ్మద్ పేట, షేర్ మొహమ్మద్ పేట అడ్డ రోడ్డు, అనుమంచిపల్లి, రామచంద్రుని పేట, చిల్లకల్లు, ధర్మవర ప్పాడు తండా, బలుసుపాడు, గౌరవరం, బండిపాలెం, విశాఖ స్టీల్ ప్లాంట్ లలో బుధవారం మే డే వేడుకలు సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. **జగ్గయ్యపేట :** ఆర్టీసీ డిపో వద్ద ఉన్న సామినేని విశ్వనాథం కార్మిక నగర్‌లో వివిధ కార్మికుల కార్యాలయాల వద్ద మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ప్రభుత్వ విప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, రాష్ట్ర నెడ్ క్రాప్ చైర్మన్ వేల్పుల రవికుమార్, తదితరులు పాల్గొన్నారు. **గంపలగూడెం :** స్థానిక సిపిఎం కార్యాలయం వద్ద మండల కార్యదర్శి గువ్వల సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో, ఊట్కూరులో ఆ పార్టీ గ్రామ కార్యదర్శి ఎన్ జె చారి పథకాన్ని ఆవిష్కరించారు. **నందిగామ :** బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆ కార్యాలయం వద్ద మేడే జెండా ను యూనియన్ అద్యక్షుడు రామస్వామి ఆవిష్కరించారు. యూనియన్ కార్యాలయం నుండి గాంధీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. హమాలీల ఆద్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. **వత్సవాయి :** పోలంపల్లి గ్రామంలో బుధవారం మేడే కార్యక్రమం నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లో సిపిఎం జెండాను, సిఐటియు జెండాను ఎగరవేశారు, **విస్సన్నపేట :** సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం సిపిఎం అనుబంధ సంఘాలతో మేడే కార్యక్రమాన్ని విస్సన్నపేటలో ఘనంగా శ్రీశ్రీ కాలేజీ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. శ్రీశ్రీ కాలేజీ వద్ద సిఐటియు జెండాను మేకల జ్ఞాన రత్నం ఎగరవేశారు. గాంధీ బొమ్మ సెంటర్లో ఉన్న బిల్డింగ్ వర్కర్ యూనియన్ జెండాను గంజిన బోయిన రాము ఎగరవేశారు. అంబేద్కర్ సర్కిల్‌లో, సిపిఎం కార్యాలయంలో జెండాను సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు ఎగరవేశారు. విస్సన్నపేట మెయిన్ రోడ్‌లో ర్యాలీ ఘనంగా నిర్వహించారు. **విజయవాడ అర్బన్ :** 14వ డివిజన్ మునిసిపల్ కార్మికుల మషర్ పాయింట్ వద్ద మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ బుధవారం ఉదయం జరిగింది. ఈ సందర్భంగా మేడే జెండాను తూర్పు సిటీ సిఐటియు అధ్యక్షులు వి.బి.రాజు ఆవిష్కరించారు.

వన్‌టౌన్ : కొత్తపేట సిపిఎం కార్యాలయం మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్లో సిపిఎం కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. తొలుతగా అల్యూమినియం రేకు మట్నా యూనియన్ పశ్చిమ సిటీ అధ్యక్షులు అమర్నాథ్ పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. సిపిఎం పశ్చిమ సిటీ కార్యవర్గ సభ్యులు కె.సూరిబాబు సిపిఎం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు మాట్లాడారు. మహిళా సంఘం నాయకురాలు బి. స్వప్న , తదితరులు పాల్గొన్నారు. 34, 35, 37, 44, 49, 50, 51, 52, 53, 55 డివిజన్ల పరిధిలో, ముఠా వర్కర్స్ యూనియన్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, ఆటో వర్కర్స్ యూనియన్, అల్యూమినియం రేకు మటన్ వర్కర్స్ యూనియన్, స్విపర్స్ యూనియన్, మట్టి లిఫ్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు బోయి సత్యబాబు తెలిపారు. 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు పంపింగ్ బూస్టర్ వద్ద మేడే ఉత్సవాలు నిర్వహించారు. బోయి సత్యబాబు ఆధ్వర్యంలో అల్యూమినియం రేకు మట్నా యూనియన్ కార్యదర్శి పి. దుర్గారావు సిఐటియు జెండాను ఆవిష్కరించారు. అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. 51వ డివిజన్ ఆంజనేయ వాగు సెంటర్‌లో సిఐటియు పశ్చిమ సిటీ నాయకులు కే. సూరిబాబు ఆధ్వర్యంలో మే డే వేడుకలు జరిగాయి. సిఐటియు జెండాను సూర కనకారావు ఆవిష్కరించగా, సిఐటియు పశ్చిమ సిటీ కార్యదర్శి ఇవి.నారాయణ ప్రసంగిం చారు. ఈ సంధర్భంగా మజ్జిగ పంపిణీ చేశారు. **తిరువూరు :** సిపిఎం ఆధ్వర్యంలో తిరువూరులో సిఐటియు, సిపిఎం పతాకాలను నాయకులు, కార్యకర్తలు, కార్మికులు ర్యాలీగా వెళ్లి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ పిఎసిఎస్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలోబోసుబొమ్మ అటో స్టాండ్ సెంటర్‌లో మజ్జిగ పంపిణీ చేశారు.



వన్‌టౌన్‌లో మేడే వేడుకలు...




విజయవాడ 6వ డివిజన్‌లో...

కార్మిక చట్టాలపై అవగాహన ఉండాలి : జడ్జి

ప్రజాశక్తి - నందిగామ :

కార్మిక చట్టాలపై ప్రతి ఒక్కరిపై అవగాహన వుండాలని నందిగామ సబ్ కోర్టు జడ్జి వి.లక్ష్మీ రాజ్యం పేర్కొన్నారు. బుధవారం కార్మిక దినోత్సవం సందర్భంగా నందిగామ సబ్ జైలులో లీగల్ అవేర్నెస్ క్యాంపు నిర్వహించారు. ముఖ్య అతిథిగా నందిగామ సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీ రాజ్యం పాల్గొని ప్రసంగించారు. న్యాయవాదులు నండ్రు శ్రీరామమూర్తి , అద్దంకి మణిబాబు, ఫణికుమార్, వెంకటరత్నం పాల్గొన్నారు.



నందిగామ సబ్ జైలు లో మాట్లాడుతున్న సీనియర్ సబ్ కోర్టు జడ్జి వి. లక్ష్మీ రాజ్యం

ఆరు బంగారు పథకాలు సాధించిన మోహన్‌రావుకు సన్మానం

జగ్గయ్యపేట: పట్టణంలోని ఆర్టీసీ బస్ డిపో సమీపంలోని బిల్డింగ్ వర్కర్స్ కార్యాలయంలో బుధవారం పట్టణానికి చెందిన చిట్యాల మోహన్‌రావు (ఏసు పాదం) ఈ మధ్య నేపాల్‌లో జరిగిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్, బాడీ బిల్డింగ్, స్విమ్మింగ్, యోగ పలు విభాగాల్లో ఆరు గోల్డ్ మెడల్స్ సాధించినందుకు బుధవారం మే డే సందర్భంగా మోహన్ రావును బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ నీలకంఠం ప్రసాద్ వైఎస్ ప్రెసిడెంట్ కర్ల జోషి, ఏఐటీయూసీ నాయకులు జోన్నెబోయిన శ్రీనివాసరావు, చిట్యాల మల్లయ్య, బిల్డింగ్ వర్కర్లు పాల్గొన్నారు.

మహీంద్రా నుండి ఎస్‌యువి 3 ఎక్స్‌వో వాహనం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆటోమొబైల్ రంగంలో అగ్రగామిగా ఉన్న మహీంద్రా అండ్ మహీంద్రా నుండి సరికొత్తగా ఎస్‌యూవి 3ఎక్స్‌వో కారును మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ ప్రతినిధి కె.రాజశేఖర్ తెలిపారు. నగరంలోని డీలర్ షిప్ నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వివరాలను తెలియచేశారు. కాంపాక్ట్ ఎస్‌యూవి సెగ్మెంట్‌లో కొత్త ప్రమాణాలకు అనుగుణంగా దీనిని రూపొందించారని తెలిపారు. విశిష్టమైన డిజైన్, ప్రీమియం ఇంటీరియర్స్, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతి, అత్యాధునిక సాంకేతిక, అబ్బురపరచే పనితీరు, సాటిలేనిభద్రతవంటి ఫీచర్లు ఉన్నాయని తెలిపారు. దీని ధర రూ.7.49 లక్షల నుండి ప్రారంభమవుతుందని తెలిపారు. వినియోగదారుల కోసం అత్యంత పటిష్టమైన, దీర్ఘకాలం మన్నేవిధంగా ఈఎస్‌యూవికారుఅత్యంత నాణ్యతతోతీర్చిదిద్దారని తెలిపారు. అన్ని మహీంద్రా డీలర్ల వద్ద కారు గురించి తెలుసుకోవచ్చని తెలిపారు.

దక్షిణ భారత స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు కృష్ణా జట్టు



ప్రజాశక్తి - వన్‌టౌన్ : కేరళలోని మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయం (కొట్టా యం) నిర్వహిస్తున్న దక్షిణ భారత అంతర్ విశ్వ విద్యాలయం హ్యాండ్ బాల్ (పురుషులు) పోటీలకు కష్ణా విశ్వవిద్యాలయంకు చెందిన బందం పయనమై వెళ్లిందని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణరావు బుధవారం తెలిపారు. ఈ బృందానికి తమ కళాశాల వ్యాయామ విభాగాధిపతి డీ. హేమచంద్రరావు మేనేజర్‌గా వ్యవహరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ బందంలో తమ కళాశాలకు చెందిన కేబీ గిరిసుబ్రహ్మణ్యం, ఎం భర్గవ్‌కిరణ్, బీ సంతోష్‌కుమార్, వీ మద్దిశంకర్, కే సంగీత్‌కుమార్, పీ తేజీ, బీ గోపీ, డీఏఆర్ కళాశాలకు చెందిన కే సుకుమార్, టీ సంజయ్, ఏబీఎస్వీ నాగేంద్ర, ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ కళాశాలకు చెందిన ఎన్ నాగశ్రీన్యాద్, పీ పుష్పరాజ్, బీ దుర్గారావు, వికాస్ కాలేజ్‌కు చెందిన ఎం మహేష్‌కుమార్, డాక్టర్ ఎల్‌హెచ్ఆర్ కళాశాల నుంచి కే వెంకటేశ్వరరావు, కే తన్వజయ తదితరులు ఉన్నారని వివరించారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు అభినందించినట్లు పేర్కొన్నారు.

న్యాయవిజ్ఞాన సదస్సు

జగ్గయ్యపేట: పట్టణ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మేడే సందర్భంగా జగ్గయ్యపేట మండల లీగల్ సర్వీసెస్ అధారిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథులుగా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కే. శ్రావణి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా కార్మికులకు కార్మిక చట్టాలపై అవగాహన కల్పించారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ మున్సిపల్ కార్మికులును సన్మానించారు.

టూ వీలర్స్ అసోసియేషన్ చలివేంద్రం ప్రారంభం

మజ్జిగ పంపిణీ చేసిన వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని గవర్నర్ పేటలో ది విజయవాడ టూ వీలర్స్ మెనిక్ అండ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రారంభించారు. అనంతరం మెకానిక్‌లకు చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఈసందర్భంగా వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన అసోసియేషన్ వారిని అభినందించారు. మెకానిక్‌లకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో టూ వీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆంజనేయ దాస్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జయరాం, అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఫిరోజ్ తదిరుతు పాల్గొన్నారు.



చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేస్తున్న వి.శ్రీనివాసరావు

ఎన్నికల్లో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకం

జిల్లా ఎన్నికల అధికారి డి.కె.బాలాజీ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, సజావుగా నిర్వహించడంలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర గణనీయమైనదని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు.సాధారణ ఎన్నికలు సందర్భంగా సూక్ష్మ పరిశీలకులకు బుధవారం స్థానిక జెడ్పి కన్వెన్షన్ హాల్లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలు స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా సజావుగా నిర్వహించేందుకు, ఎన్నికల నిర్వహణ తీరు పరిశీలించేందుకు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో ఎన్నికల సంఘం వెబ్ కాస్టింగ్, నిరంతర వీడియోగ్రఫీ ఏర్పాట్లతో పాటు సూక్ష్మ పరిశీలకులను నియమిస్తుందన్నారు. ఇందులో భాగంగా ఈ రోజు సూక్ష్మ పరిశీలకుల విధులు బాధ్యతలు గురించి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మీ విధులు బాధ్యతలకు సంబంధించి 18 పాయింట్లు క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకుని అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. మచిలీపట్నం లోక్ సభ స్థానానికి, పెడన మచిలీపట్నం అవనిగడ్డ శాసనసభ స్థానాలకు సాధారణ పరిశీలకులు జాన్ కింగ్స్ లే మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో మీ విధులు బాధ్యతలు పట్ల అవగాహన కలిగి ఉండాలని, సందేహాలు నివత్తి చేసుకోవాలని సూచించారు. గన్నవరం, గుడివాడ, పామర్రు, పెనమలూరు అసెంబ్లీ నియోజక వర్గాల సాధారణ పరిశీలకులు నరహరి సింగ్ బంగర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకులు ఎన్నికల సంఘం యొక్క కళ్ళు చెవులు వంటి వారని అన్నారు. డిఆర్ఒ కె చంద్రశేఖర రావు మాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్లకు నియోజకవర్గాల వారి విధుల కేటాయింపు జరిగిందన్నారు నియోజకవర్గ స్థాయిలో ఈనెల 8న శిక్షణ ఉంటుందన్నారు. తొలుత కలెక్టరేట్ సూపర్నెంట్ తేజేశ్వరరావు మైక్రో అబ్జర్వర్ల విధులు బాధ్యతలు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మ్యాన్ పవర్ నోడల్ అధికారి, జడ్పీ సీఈవో ఆనంద్ కుమార్, శిక్షణ నోడల్ అధికారి బి.మురళీ కిషోర్, ఎల్. డి. ఎం.జయవర్ధన్, కమ్యూనికేషన్ నోడల్ అధికారి ఎస్ఎస్ కృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ డి.కె.బాలాజీ

హోం ఓటింగ్‌కు బృందాలు : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : నేటి నుండి జిల్లాలోని వయోవద్ధులు దివ్యాంగులకు ఇంటి వద్దనే ఓటు వేసుకునే (హోం ఓటింగ్) సౌకర్యం కల్పించేందు కోసం జిల్లా వ్యాప్తంగా 35 బృందాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 85 సంవత్సరాలు పైబడి ఉన్న వయోవృద్ధులు, 40 శాతం పైబడి వికలత్వం ఉన్న వికలాంగులకు వారి ఇంటి వద్దనే ఓటింగ్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఇందుకోసం జిల్లాలో 35 హోమ్ ఓటింగ్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు.గన్నవరం, పెనమలూరు, అవనిగడ్డ నియోజక వర్గాలలో 6 బందాలు చొప్పున, పామర్రు నియోజకవర్గంలో 5 బందాలు, మచిలీపట్నం, పెడన, గుడివాడ నియోజక వర్గాలలో 4 బందాలు చొప్పున ఏర్పాటు చేశామన్నారు. ఒక్కో హెూమ్ ఓటింగ్ బందంలో ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక సహాయ పోలింగ్ అధికారి, ఒక సూక్ష్మ పరిశీలకులు, ఒక వీడియో గ్రాఫర్, పోలీస్ ఎస్కార్ట్ ఉంటాయన్నారు .ఇదివరకే 12 డి ఫారం అందజేసి హెూమ్ ఓటింగ్ కు దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే ఈ సదుపాయం కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో మొత్తం 9,114 మంది 85 సంవత్సరాల పైబడి ఓటర్లు ఉన్నారన్నారు. అలాగే 22,429 మంది దివ్యాంగులు ఉన్నారన్నారు.హెూమ్ ఓటింగ్ ప్రక్రియ రెండు సార్లు జరుగుతుందని అందులో తొలిసారి ఈ నెల 2 వ తేదీ నుంచి 8 వ తేదీ వరకు, రెండవ సారి 9 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు జరుగుతుందన్నారు.



మాట్లాడుతున్న బాలాజీ

జెఇఇ మెయిన్స్‌లో ఫిట్జీకి ఆలిండియా ర్యాంకులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : జెఈఈ మెయిన్స్‌లో ఫిట్జీ కి ఆలిండియా ర్యాంకులు వచ్చాయని ఫిట్జీ గ్రూప్ డైరెక్టర్ ఆర్.ఎల్.త్రిఖా తెలిపారు. నగరంలోని ఫిట్జీ విజయవాడ శాఖ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ – 2024 ఫలితాలలో ఫిట్జీ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనపరచారని తెలిపారు. ఆలిండియా స్థాయిలో 1, 3, 13, 16 ర్యాంకులు సాధించాని తెలిపారు. ఫిట్జీ ఆలిండియా టెస్టు సిరీస్ విద్యార్థి గజరే నీల్ కృష్ణ , నిర్మల్ కుమార్ మొదటి ర్యాంకు సాధించారని తెలిపారు. త్రీ ఇయర్ స్కూల్ ప్రోగ్రామ్ విద్యార్థి ఆరవ్ భట్ మూడో ర్యాంకు సాధించగా మరో విద్యార్థి శ్రీయష్ మోహన్ కల్లూరి, 13వ ర్యాంకు సాధించాడని తెలిపారు. ఆన్‌లైన్ క్లాస్‌రూమ్ విద్యార్థి మహ్మద్ సుఫియాన్ 16వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు.

స్పోకెన్ ఇంగ్లీషు శిక్షణా తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి - ఉయ్యూరు : విద్యార్థుల్లో సజనాత్మకత విజ్ఞానం పోటీ తత్వం విద్యతోపాటు ఇంగ్లీషు భాషపై పట్టు సాధించుకోవడానికి స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణా తరగతులు ఉపయోగ పడతాయని డాక్టర్ పర్చూరి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మద్రెడ్డి శ్రీరాములు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉయ్యూరు పట్టణంలోని విద్యార్థులు వేసవి సెలవుల్లో శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - చల్లపల్లి : చల్లపల్లి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చల్లపల్లి బందర్ రోడ్ లో నంబూరు గుప్తా మెడికల్ షాప్‌లో దాతల సహకారంతో 500 మంది దాహార్తులకు మజ్జిగ పంపిణి బుధవారం నిర్వహించారు ఈ రోజు నుంచి 30 రోజులు దాతల సహకారంతో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వాసవి క్లబ్ చల్లపల్లి వారు తెలియజేశారు మండుటెండలో ప్రజలకు చల్లని మజ్జిగ అందిస్తున్న దాతలు వారికి వారి కుటుంబానికి వాసవి మాత ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని చల్లపల్లి ప్రజలు కోరుతున్నారు

సిపిఐ, కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారం

ప్రజాశక్తి - భవానీపురం : బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, ముస్లిం, క్రిస్టియన్ అల్పసంఖ్యాక వర్గాల వారికి రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్‌లను రద్దు చేస్తామని నరేంద్రమోదీ, అమిత్‌షా చెప్పడం రాజ్యాంగ విరుద్ధమని, ఇది దేశ పౌరుల హక్కులను కాలరాయడమేనని ఇండియా కూటమి బలపరిచిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు చెప్పారు. మోదీ, అమిత్ షా ప్రకటనలపై ఇక్కడ పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి, వైసీపీ అభ్యర్థి తమ వైఖరిని స్పష్టంచేయాలని డిమాండ్ చేశారు. సామాజిక, ఆర్థిక పరిస్థితులు, మత ప్రాతిపదికన రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లకు తాము కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టంచేశారు. జి.కోటేశ్వరరావు బుధవారం 42వ డివిజన్ హౌసింగ్ బోర్డు కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



సిపిఐ అభ్యర్థి కోటేశ్వరరావు ప్రచారం

రాహుల్‌కు మద్దతునిచ్చి, దేశాన్ని కాపాడుకుందాం

ప్రజాశక్తి - గంపలగూడెం : భారతదేశాన్ని అరాచక శక్తుల నుండి విడిపించడానికి రాహుల్ గాంధీ చేస్తున్న న్యాయ పోరాటానికి మనమంతా మద్దతు పలుకుదామని ఇండియా కూటమి విజయవాడ ఎంపీ అభ్యర్థి వల్లూరి భార్గవ్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా, బుధవారం రాత్రి గంపలగూడెం మండలంలో పలు గ్రామాలు పర్యటించి, ప్రసంగించారు. ఈ సందర్భంగా తోట మూలలో మాట్లాడుతూ, ఒక్క అవకాశం అన్న జగన్ కు ఓటు వేసిన, టిడిపికి ఓటేసిన బిజెపికి ఓటేసినట్లేనని వివరించారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేసిన మోడీని ఇంటికి పంపాలన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మేకల నాగేంద్రప్రసాద్, స్థానిక మండల కార్యదర్శి గువ్వల సీతారామిరెడ్డి, సిపిఐ నాయకులు షేక్ నాగుల్ మీర వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



గంపలగూడెంలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం